1st Year Happy Work Anniversary.

RNI : APTEL / 2023 / 89152

షణ్ముఖ SHANMUKHAVELUGU

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు    తెలుగు దినపత్రిక

Good for Health

Best for Readers

సంపుటి : 2 సంచిక : 267 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శుక్రవారం 05 సెప్టెంబర్ 2025 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 02 ISSUE : 267 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Friday 05 September 2025 PAGES : 8 PRICE : 3/-


## యూనివర్సల్ హెల్త్ పాలసీకి ఏపీ కేబినెట్ ఆమోదం




**(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 04)**

ఏపీ మంత్రివర్గం కీలక నిర్ణయం తీసుకుంది. యూనివర్సల్ హెల్త్ పాలసీ కి కేబినెట్ ఆమోదముద్ర వేసింది. రాష్ట్రంలోని ప్రజలందరికీ ఆరోగ్య బీమా కల్పిస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం కొనసాగుతోంది. ఈ భేటీలో పలు కీలక నిర్ణయాలకు కేబినెట్ ఆమోదం తెలిపింది.

ఆయుష్మాన్ భారత్-ఎన్టీఆర్ వైద్యసేవా పథకం కింద యూనివర్సల్ హెల్త్ పాలసీకి మంత్రివర్గం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. దీని ద్వారా ఒక్కో కుటుంబానికి ఏడాదికి రూ.25లక్షల వరకూ ఉచిత చికిత్సలు అందేలా కొత్త విధానానికి ఆమోదముద్ర వేసింది. ఆర్థిక స్థితిగతులతో సంబంధం లేకుండా అందరికీ హెల్త్ పాలసీ అమలయ్యేలా నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని 1.63 కోట్ల కుటుంబాలకు ఆరోగ్య బీమా అందేలా ప్రభుత్వం కార్యాచరణ రూపొందించింది.

2,493 నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో ఉచితంగా వైద్య సేవలు పొందేలా ఎన్టీఆర్ వైద్యసేవ హైబ్రిడ్ విధానాన్ని ప్రభుత్వం అమలు చేయనుంది. మొత్తం 3,257 చికిత్సలను హైబ్రిడ్ విధానంలో ఉచితంగా అందించనుంది. కేవలం ఆరు గంటల్లోనే వైద్య చికిత్సలకు అనుమతులు ఇచ్చేలా ప్రీ ఆథరైజేషన్ మేనేజ్‌మెంట్ చేయనున్నారు. రూ.2.5 లక్షలలోపు వైద్య చికిత్సల క్లెయిమ్‌లు ఇన్సూరెన్స్ కంపెనీల పరిధిలోకి వచ్చేలా కొత్త విధానం రూపొందించారు. రూ.2.5 లక్షల నుంచి -మిగతా 2లో

## జీఎస్టీ సంస్కరణలు.. కోట్ల కుటుంబాల కష్టాలను తొలగిస్తాయి

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 04)**

జీఎస్టీ శ్లాబుల్లో సవరణ చేస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ స్పందించారు. స్వాతంత్ర్య దినోత్సవం నాడు ఎర్రకోట నుంచి ఇచ్చిన హామీని ప్రధాని మోదీ నెరవేర్చారని కొనియాడారు. ఈ మేరకు 'ఎక్స్'లో పవన్ పోస్ట్ చేశారు.



"జీఎస్టీ భారాన్ని తగ్గించడం ద్వారా సంస్కరణలను ముందుకు తీసుకువచ్చారు. దీంతో పేద, మధ్యతరగతి, రైతులకు ఉపశమనం కలుగుతుంది. విద్య, బీమాపై జీఎస్టీని పూర్తిగా తొలగించడంతో ప్రజలపై భారం ఉండదు. పేదల భవిష్యత్తుకు మరింత భరోసా కల్పించడాన్ని స్వాగతిస్తున్నాను. ఈ సంస్కరణలు దేశంలోని కోట్ల కుటుంబాల కష్టాలను తగ్గిస్తాయి. ప్రజల సంక్షేమం కోసం సంస్కరణలు తెచ్చిన ప్రధాని మోదీ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో పాటు జీఎస్టీ కౌన్సిల్‌కు నా కృతజ్ఞతలు. ఈ ఏడాది ప్రారంభంలో ఆదాయపు పన్ను మినహాయింపు పరిమితిని పెంచారు. ఈ జీఎస్టీ సంస్కరణలు దేశానికి -మిగతా 2లో

## ప్రజలే జగన్‌కు ప్రతిపక్షహోదా ఇవ్వలేదు: ప్రత్తిపాటి



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 04)**

'జగన్ ఒంటి నిండా విద్వేషమే.. నరనరాన విషమే.. అణువణువూ అహంకారమే' అని మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు విమర్శించారు. రైతులకు యూరియా దొరకడం లేదని విష ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఆస్తి కోసం సోదరిని దూరం పెట్టిన వ్యక్తి.. ఆడ బిడ్డలకు రక్షణ లేదంటున్నారని ఆరోపించారు. గురువారం -మిగతా 2లో

## డీఎస్సీతో 16 వేల పోస్టులను విజయవంతంగా భర్తీ చేశాం: నారా లోకేశ్



**(షణ్ముఖ వెలుగు, అమరావతి, సెప్టెంబర్ 04)**

రాష్ట్రంలో 16 వేల పైచిలుకు ఉపాధ్యాయ పోస్టులను విజయవంతంగా భర్తీ చేశామని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. జగన్ ఒక్క డీఎస్సీని కూడా నిర్వహించలేదని విమర్శించారు. క్యాబినెట్ భేటీకి ముందు మంత్రులతో నారా లోకేశ్ సమావేశమయ్యారు. డీఎస్సీ అభ్యర్థులతో అభినందన సభ పెడితే బాగుంటుందని లోకేశ్‌కు మంత్రులు సూచించారు.

గతేడాది ఇదే సమయంలో తలెత్తిన బుడమేరు వరదపై -మిగతా 2లో

## జగన్ హయాంలో ఇళ్ల నిర్మాణంలో భారీ కుంభకోణం



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 04)**

జగన్ హయాంలో ఇళ్ల నిర్మాణంలో భారీ కుంభకోణం జరిగిందని మాజీ మంత్రి, తెదేపా ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి విమర్శించారు. ఒక్క ఇల్లు కూడా పూర్తి కాలేదని ఎద్దేవా చేశారు. అదనపు ధరలతో ఐరన్ కొనుగోలు చేశారని వివరించారు. రూ.3,200 కోట్లు మెటీరియల్ కొనుగోలుకు ఖర్చు చేసినట్లు పేర్కొన్నారన్నారు. లబ్ధిదారుల దొంగ సంతకాలతో మెటీరియల్ మాయం చేశారని ఆరోపించారు. దీనిపై సీఎం చంద్రబాబు విజిలెన్స్ విచారణకు ఆదేశించారన్నారు.

"మెటీరియల్ కొనుగోళ్లలో రూ.100 కోట్లు అవినీతి జరిగినట్లు నివేదిక వచ్చింది. కేవలం స్టీల్ కొనుగోలులో రూ.250 కోట్లు కుంభకోణం జరిగింది. ఒక స్టిక్కర్ రూ.630 అయితే రూ.1,300 కొట్టేశారు. 80 శాతం ఇళ్లను పునాది స్థాయిలోనే వదిలేసి పోయారు. ఒక్క ఇంటికి వాడాల్సిన సిమెంట్‌ను 3 ఇళ్లకు వాడారు. భూముల కొనుగోళ్లలోనూ భారీగా అక్రమాలు జరిగాయి" అని సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఆరోపించారు.

## ట్రంప్.. టారిఫ్ వార్ ముగించండి: థరూర్



**(షణ్ముఖ వెలుగు,ఢిలీ,సెప్టెంబర్ 04)**

ప్రపంచానికి అత్యవసరమైన భారత్-అమెరికా వ్యూహాత్మక బంధాన్ని కాపాడేందుకు డొనాల్డ్ ట్రంప్ టారిఫ్ యుద్ధాన్ని ముగించాలని కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ సూచించారు. అమెరికా అధ్యక్షుడు న్యూదిల్లీని దూరం చేసుకొంటే క్వాడ్ కూటమి బలహీనపడిపోతుందని ఆయన హెచ్చరించారు. ఓ ఆంగ్లపత్రికకు రాసిన వ్యాసంలో ఈ అంశాలను ప్రస్తావించారు. ఫలితంగా ప్రాంతీయ భద్రతలో అస్థిరత ఏర్పడటమే కాకుండా.. భారత్ అమెరికా వ్యతిరేక కూటమిలోని రష్యా, చైనాకు దగ్గరవుతుందన్నారు. వ్యూహాత్మక స్వతంత్ర వైఖరి అనేది సార్వభౌమాధికారమని అమెరికా గుర్తించాలన్నారు.

"భారత్ కేవలం వాణిజ్య భాగస్వామే కాదు. అది ఇండో-పసిఫిక్‌లో నిర్ణయాత్మక పాత్ర పోషించే దేశం. న్యూదిల్లీని దూరం చేసుకొంటే క్వాడ్ బలహీనపడే ప్రమాదం ఉంది. ఈ కూటమి సదస్సును భారత్ త్వరలో నిర్వహించనుంది. ఏ దేశమైన జాతీయ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని నిర్ణయాలు తీసుకొంటుంది. తమ ఇంధన సరఫరాదారుల ఎంపిక.. లేదా ఆయుధ కొనుగోళ్లను విషయంలో భారత్‌ను శిక్షించడం సరికాదు. అవి ప్రతికూల ప్రభావం చూపుతాయి" అని థరూర్ పేర్కొన్నారు. భారత్-అమెరికా సంబంధాలు మెరుగుపడటానికి ఆయన కొన్ని ప్రతిపాదనలు చేశారు. భారత్ లేబర్ -మిగతా 2లో

## రైతులంతా జగన్ ఇంటి దగ్గర నిరసన చేపట్టాలి



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 04)**

ఏపీలో రైతాంగానికి అన్యాయం జరుగుతోందని మాజీ సీఎం జగన్, వైకాపా నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు. ఈ నెల 9న రైతుల కోసం వైకాపా నేతలు నిరసన కార్యక్రమాలు చేస్తామంటున్నారని, వారంతా రైతులను మోసం చేసిన జగన్ ఇంటిదగ్గర నిరసన చేపట్టాలని అన్నారు.

"గత ఐదేళ్లలో యూరియా, విత్తనాలను బ్లాక్ చేసిన జగన్..తన మేనమామ ఫ్యాక్టరీలకు తరలించారు. ఫేక్ వార్తలు సృష్టించడంలో జగన్‌మోహన్ రెడ్డి దిట్ట. కూటమి ప్రభుత్వం అన్ని వర్గాలకు సముచిత స్థానం ఇస్తుంది. ప్రజలు ఆనందపడే విధంగా పాలన జరుగుతుంది. వైకాపా ప్రభుత్వం ఉత్తరాంధ్రను పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. వైకాపా నాయకుల మాటలు దెయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్లుగా ఉన్నాయి. యూరియా కొరతపై కూటమి ఎంపీలమంతా -మిగతా 2లో

## ఉగ్రవాదంపై పోరాడుతున్నాం ప్రధాని మోదీ

**(షణ్ముఖ వెలుగు,ఢిలీ,సెప్టెంబర్ 04)**

ఉగ్రవాదంపై సింగపుర్‌తో కలిసి భారత్ పోరాడుతోందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. గురువారం ఆ దేశ ప్రధాని లారెన్స్ వాంగ్‌న్యూదిల్లీలో ప్రధాని మోదీతో భేటీ అయ్యారు. ఈ సమావేశం సందర్భంగా ఇరు దేశాల సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని విస్తరించేందుకు అవసరమైన రోడ్‌మ్యాప్‌ను విడుదల చేశారు. ప్రస్తుతం ఉన్న భౌగోళిక రాజకీయ ఒడిదొడుకులను తట్టుకోవడానికి ఇరు దేశాల -మిగతా 2లో



## ఎన్‌కౌంటర్ అవుతారా.. ప్రాణాలు కాపాడుకుంటారా?

**(షణ్ముఖ వెలుగు,ఢిలీ, సెప్టెంబర్ 04)**

నక్సలైట్లందరినీ పూర్తిగా నిర్మూలించే వరకూ మోదీ ప్రభుత్వం విశ్రమించబోదని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. పోలీసుల ఎదుట లొంగిపోయి ప్రాణాలు కాపాడుకోవడమా.. భద్రతా బలగాల చేతిలో హతంకావడమా తేల్చుకోవాలని వారిని హెచ్చరించారు. ఆపరేషన్ బ్లాక్ ఫారెస్టును -మిగతా 2లో



# చిన్నారుల చాక్లెట్లపైనా భారీగా పన్ను వేశారు - కాంగ్రెస్‌పై మోదీ ధ్వజం



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,సెప్టెంబర్ 04)

వస్తు-సేవల పన్ను రేట్లలో సంస్కరణలపై ప్రధాని మోదీ స్పందించారు. దేశాన్ని స్వావలంబన దిశగా మార్చడానికి తదుపరి తరం సంస్కరణలు అవసరమని భావించామని, ఇందుకు అనుగుణంగానే తమ ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. దీపావళి, ఛత్‌పూజకు ముందే ప్రజలకు రెట్టింపు ఆనందం ఉంటుందని హామీ ఇచ్చామని.. చెప్పినట్లుగానే ప్రజలకు సంతోషకరమైన నిర్ణయాలు తీసుకున్నామన్నారు. జాతీయ అవార్డులు పొందిన టీచర్లను ఉద్దేశించి మాట్లాడిన మోదీ పన్నులపై కాంగ్రెస్ అనుసరించిన తీరుపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. చిన్నారుల చాక్లెట్ల నుంచీ ప్రతి వస్తువుపైనా భారీగా పన్ను వసూలు చేసిందన్నారు.

"కాంగ్రెస్ హయాంలో భారీగా పన్నులు వేశారు. చిన్నారుల చాక్లెట్లపైనా 21శాతం పన్ను వసూలు చేశారు. నేనే ఆ పని చేసివుంటే.. నాపై తీవ్ర విమర్శలు చేసేవారు. మా ప్రభుత్వ విధానం మాత్రం ప్రజలకు అనుకూలంగా వెళ్లడమే. నవరాత్రి తొలి రోజు నుంచే జీఎస్టీ కొత్త రేట్లు అమల్లోకి రానున్నాయి. ఈ సంస్కరణల ద్వారా ఆర్థిక వ్యవస్థకు కొత్తగా పంచరత్నాలను జోడించాం. జీఎస్టీ రేట్ల తగ్గింపుతో పేదలు, మధ్యతరగతి, మహిళలు, విద్యార్థులు, రైతులు, యువత.. ప్రతిఒక్కరికీ ప్రయోజనం ఉంటుంది. వీటివల్ల మరింత ముందుగానే ఆత్మనిర్భర భారత్ సాకారమవుతుంది.

హెయిర్‌క్లిప్‌లు కూడా విదేశాల నుంచి తెచ్చుకునే విధానం మారాలి. ప్రస్తుతం రూ.లక్ష కోట్ల విలువైన వంటనూనె దిగుమతి చేసుకుంటున్నాం. ఇంత మొత్తం బయటకు వెళ్లకుండా ఆపగలిగితే ఎన్నో పాఠశాలలు నిర్మించుకోవచ్చు. చంద్రయాన్ విజయంతో శాస్త్రవేత్తలు కావాలనే కాంక్ష మన విద్యార్థుల్లో పెరిగింది. నూతన ఆవిష్కరణలకు సమయం ఆసన్నమైంది.

టీచర్లు విద్యాబుద్ధులు నేర్పడమే కాదు.. యువతరానికి దారి చూపాలి. చిన్నారుల్లో డిజిటల్ దుష్ప్రభావాన్ని కూడా తగ్గించే బాధ్యత మనపై ఉంది. గ్యాంబ్లింగ్ విషయంలో ప్రభుత్వం కఠిన నిర్ణయం తీసుకుంది. గాంధీజీ నినాదం స్వదేశీ.. దాన్ని అందరం అమలు చేద్దాం. దేశీయ ఉత్పత్తుల వినియోగంతో దేశ రూపురేఖలు మారిపోతాయి. మేడిన్ ఇండియాపై విద్యార్థి దశ నుంచే అవగాహన కల్పించాలి. మనదేశంలో తయారైన వస్తువులనే వాడాలి. ఇందుకు సంబంధించి ప్రతి ఇల్లు, దుకాణం బయట బోర్డులు కనిపించాలి" అని పిలుపునిచ్చారు.

# సూరి రామచంద్రరావుకు మాతృవియోగం



(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, సెప్టెంబర్ 4)

కొప్పు వారి వీధిలో మరణించిన సూర్య సత్యనారాయణ వైఆఫ్ సూర్య కాశయ్య సంజీరావుపేట సతీమణి , మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సాంస్కృతిక కమిటీ కార్యదర్శి అయిన సూరి రామచంద్ర రావు మాతృమూర్తి మరణించడం తెలిసి గిద్దలూరు మానవతా ఆత్మీయ కమిటీ ద్వారా మరణించిన ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తూ పూలమాల సమర్పించి వారి కుటుంబ సభ్యులకు మన ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. కార్యక్రమంలో మానవతా చైర్మన్ పాలుగుల్ల వెంకట శివారెడ్డి, మానవతా అధ్యక్షులు మాలపాటి సత్యనారాయణరెడ్డి, కోశాధికారి దగ్గుపాటి వెంకటేశ్వర్లు, మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ బివిఎస్ నారాయణరెడ్డి, మానవతా పర్యావరణ పరిరక్షణ కమిటీ కార్యదర్శి సూర్య సుబ్రహ్మణ్యం, మానవతా కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మొదటి పేజీ తరువాయి

# యూనివర్సల్ హెల్త్ పాలసీకి ఏపీ కేబినెట్ ఆమోదం

రూ.25 లక్షల వరకూ వ్యయాన్ని ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ భరించనుంది. 1.43 కోట్ల పేద కుటుంబాలు, 20 లక్షల మంది ఇతర కుటుంబాలకూ వర్తించేలా నూతన విధానాన్ని తీసుకొస్తున్నారు.

కొత్తగా 10 వైద్య కళాశాలలకు ఆమోదం

మరోవైపు కొత్త వైద్యశాలల విషయంలోనూ మంత్రివర్గం కీలక నిర్ణయం తీసుకుంది. పీపీపీ విధానంలో రాష్ట్రంలో 10 కొత్త వైద్య కళాశాలల ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. రెండు దశల్లో ఆదోని, మదనపల్లె, మార్కాపురం, పులివెందుల, పెనుగొండ, పాలకొల్లు, అమలాపురం, నర్సీపట్నం, బాపట్ల, పార్వతీపురంలో వైద్య కళాశాలలు ఏర్పాటు చేయనున్నారు. ఈ మేరకు ఆర్‌ఎఫ్‌పీ జారీ చేసేందుకు మంత్రివర్గం అనుమతి ఇచ్చింది.

# జీఎస్టీ సంస్కరణలు.. కోట్ల కుటుంబాల కష్టాలను తొలగిస్తాయి

నిజమైన దీపావళి బహుమతిగా నిలుస్తాయి" అని పవన్ పేర్కొన్నారు.

జీఎస్టీలో సంస్కరణలు శుభపరిణామం: మంత్రి పయ్యావుల

జీఎస్టీలో సంస్కరణలు తీసుకురావడం శుభపరిణామమని రాష్ట్ర ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. జీఎస్టీలో పలు మార్పులు, చేర్పులు అవసరమని సీఎం చంద్రబాబు మొదటి నుంచి చెబుతున్నారని గుర్తుచేశారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రతిపాదించిన జీఎస్టీ మార్పులకు ఏపీ పూర్తిగా మద్దతు ఇచ్చిందన్నారు. గురువారం జరిగిన సమావేశంలో కొన్ని రాష్ట్రాల ఆర్థిక మంత్రులు వ్యతిరేకించినా.. నిర్మలా సీతారామన్ చొరవతో ఏకాభిప్రాయం తీసుకున్నారని చెప్పారు. ఈ మార్పులతో రాష్ట్రాలు ఆదాయం కోల్పోతున్నప్పటికీ పేద, మధ్యతరగతి ప్రజల ప్రయోజనాల దృష్ట్యా నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. తెదేపా మొదటి నుంచీ పేద, మధ్యతరగతి ప్రజల ప్రయోజనాల కోసమే పనిచేస్తోందన్నారు.

# ప్రజలే జగన్‌కు ప్రతిపక్షహోదా ఇవ్వలేదు: ప్రత్తిపాటి

ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అవినీతి మీడియాలో దుష్ప్రచారం చేసి ఆనందించే వ్యక్తిత్వం జగన్‌దని దుయ్యబట్టారు. వైకాపా హయాంలో రైతు ఆత్మహత్యల్లో ఏపీ రెండో స్థానంలో ఎందుకు నిలిచిందో చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజలే తనను ప్రతిపక్షనేత చేయలేదన్న నిజం గ్రహించలేని స్థితిలో జగన్ ఉన్నారని ఎద్దేవా చేశారు.

# డీఎస్సీతో 16 వేల పోస్టులను విజయవంతంగా భర్తీ చేశాం: నారా లోకేశ

లోకేశ్ చర్చించారు. జగన్ ఐదేళ్ల నిర్వాకంతో బుడమేరు కట్ట తెగి సమస్యలు ఎదుర్కొన్నామన్నారు. గత అనుభవాలతో ఈసారి అప్రమత్తంగా ఉన్నట్లు తెలిపారు. అన్ని శాఖల సమన్వయంతో సవాళ్లు దీటుగా ఎదుర్కొన్నామని వివరించారు. ఇన్‌ఛార్జి మంత్రులు నియోజకవర్గాల్లో కార్యకర్తల్ని కలవాలని కోరారు.

వారి సమస్యల పరిష్కారానికి గ్రీవెన్స్‌లు నిర్వహించాలని సూచించారు.

జిల్లాల్లో ఎక్కడైనా యూరియా సమస్య ఉందా అని లోకేశ్ ఆరా తీశారు. అన్ని జిల్లాల్లో తగినంత యూరియా లభ్యత ఉందని మంత్రులు వివరించారు. రైతుల ముసుగులో వైకాపా నేతలు చేస్తున్న కుతంత్రాలను దీటుగా తిప్పికొట్టాలన్నారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి రోజు తల్లి పట్ల జగన్ వ్యవహరించిన తీరును రాష్ట్రమంతా చూసిందన్నారు. కన్న తల్లినే సరిగా పట్టించుకోని సైకోయిజం జగన్ రూపంలోనే చూశామని పేర్కొన్నారు. జీఎస్టీ శ్లాబ్‌లు కుదించి నిత్యావసరాల ధరలు తగ్గించడం చరిత్రాత్మక సంస్కరణ అని లోకేశ్ తెలిపారు. సంస్కరణలు చేపట్టిన ప్రధాని మోదీకి లోకేశ్ కృతజ్ఞతలు తెలిపారు.

# రైతులంతా జగన్ ఇంటి దగ్గర నిరసన చేపట్టాలి

కేంద్ర మంత్రిని కలిసి వినతిపత్రం ఇచ్చాం. విశాఖను ఐటీ హబ్‌గా తీర్చిదిద్దుతున్న తరుణంలో డైవర్ట్ చేయాలని వైకాపా నాయకుల ప్రయత్నాలు చేస్తున్నారు. జగన్ చేసిన విధ్వంసాన్ని అందరూ గుర్తుపెట్టుకోవాలి. సీఎం చంద్రబాబు దూరదృష్టితో పాలన సాగిస్తున్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ కోసం జగన్ ఏం చేశారో చెప్పాలి. చంద్రబాబు స్టీల్‌ప్లాంట్‌కు ప్రత్యేక ప్యాకేజీ తీసుకొచ్చారు. వైకాపా నాయకులు ఆత్మ పరిశీలన చేసుకొని ముందుకెళ్లాలి" అని అప్పలనాయుడు హితవు పలికారు.

# ట్రంప్.. టారిఫ్ వార్ ముగించండి: థరూర్

మార్కెట్‌ను ప్రభావితం చేసే విధించిన టారిఫ్‌లను తొలగించడం, చర్చలను వేగవంతం చేయడం, అత్యున్నత స్థాయిలో దౌత్యాన్నివేగవంతం చేయడం వంటివి పాటించాలన్నారు.

ఇంకా పూర్తి మోత మోగలే!

అంతకుముందు థరూర్ అల్ అరేబియా ఇంగ్లిష్‌తో మాట్లాడుతూ భారత్ 200ఏళ్ల పరాయి పాలనను మర్చిపోయి.. విధానాల తయారీలో విదేశీ జోక్యాన్ని అనుమతించే పరిస్థితి లేదన్నారు. ఈ టారిఫ్‌లు పూర్తిగా అన్యాయమని పేర్కొన్నారు.

# ఉగ్రవాదంపై పోరాడుతున్నాం ప్రధాని మోదీ

సంబంధాలు మరింత బలోపేతం కావాల్సిన విషయాన్ని లారెన్స్ వాంగ్ నొక్కి చెప్పారు. ఇక ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడుతూ ఉగ్రవాదంపై ఇరు దేశాలకు . సమష్టిగా టెర్రరిజంపై పోరాడటం మానవత్వాన్ని నమ్మే ప్రతిదేశం విధి అని రెండు దేశాలు బలంగా విశ్వసిస్తున్నాయని చెప్పారు. సమష్టిగా విశ్వసించే విలువలే పునాదిగా ఇరుదేశాల సంబంధాలు ఉన్నట్లు మోదీ పేర్కొన్నారు. ఇదే పరస్పర ప్రయోజనాలను, శాంతి, సుసంపన్నతకు అవసరమైన సమష్టి దార్శనికత అందిస్తుందన్నారు.

ట్రంప్.. టారిఫ్ వార్ ముగించండి: థరూర్

ఈ సందర్భంగా భారత్-సింగపూర్ మధ్య పలు ఒప్పందాలపై సంతకాలు జరిగాయి. డిజిటల్ అసెట్ ఇన్నోవేషన్‌పై భారత ఆర్‌బీఐ, మానిటరీ అథారిటీ ఆఫ్ సింగపూర్ మధ్య అగ్రిమెంట్ జరిగింది.

# ఎన్‌కౌంటర్ అవుతారా.. ప్రాణాలు కాపాడుకుంటారా?

విజయవంతంగా పూర్తి చేసిన సీఆర్‌పీఎఫ్, ఛత్తీస్‌గఢ్ పోలీసులు, కోబ్రా దళాలను బుధవారం దిల్లీలో ఆయన సత్కరించారు. వేడి, ప్రతికూల భౌగోళిక పరిస్థితులు, మందుపాతరల ప్రమాదాలను లెక్కచేయకుండా కర్రెగుట్టల్లో భద్రతా బలగాలు మావోయిస్టుల బేస్ క్యాంపును విజయవంతంగా ధ్వంసం చేశాయని ప్రశంసించారు.

# సామాజిక మాధ్యమాల్లో.. తప్పుడు ప్రచారంపై ఉక్కుపాదం


(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 04)

సామాజిక మాధ్యమాల్లో వెర్రితలలు వేస్తున్న అసత్య, తప్పుడు వార్తల ప్రచారానికి అడ్డుకట్ట వేసేందుకు ప్రత్యేక చట్టం తేవాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది. రాజకీయ దురుద్దేశంతో ప్రజల్లో గందరగోళం సృష్టించడం, వర్గాలు, ప్రాంతాల మధ్య విభేదాలు ప్రేరేపించడం, ప్రభుత్వ విధానాలు, కార్యక్రమాలపై ప్రజల్లో వ్యతిరేకత పెంచడం లక్ష్యంగా, అవాస్తవాలు ప్రచారం చేస్తూ పేట్రేగిపోతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్న నిర్ణయానికి వచ్చింది. గురువారం మంత్రివర్గ సమావేశంలో ఈ అంశంపై సుదీర్ఘంగా చర్చించారు. ఫేక్ వార్తలకు అడ్డుకట్ట వేసేందుకు చేపట్టాల్సిన చర్యలపై మంత్రులు అనిత, పార్థసారథి, నాదెండ్ల మనోహర్, సత్యకుమార్ యాదవ్‌లతో మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమిస్తున్నట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. సోషల్ మీడియా ఖాతాల్ని ఆధార్‌తో అనుసంధానించడం లాంటి చర్యల ద్వారా... సోషల్ మీడియా అరాచకశక్తులకు అడ్డుకట్ట వేయగలమా? వంటి అంశాల్ని క్షుణ్ణంగా అధ్యయనం చేసి వీలైనంత త్వరగా నివేదిక సిద్ధం చేయాలని మంత్రుల కమిటీకి సీఎం సూచించారు. "కొందరు దురుద్దేశంతో తప్పుడు పోస్టులు పెడుతూ... వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారు. అలాంటి తప్పుడు ప్రచారంపై ప్రజలకు వాస్తవాలు చెబుతూనే, ఆ పోస్టులు పెట్టిన వారిని కఠినంగా శిక్షించాలి. భావప్రకటన స్వేచ్ఛ ఉండాలి గానీ, శ్రుతి మించకూడదు" అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఇటీవల కుప్పం నియోజకవర్గానికి హంద్రీ-నీవా నుంచి ముఖ్యమంత్రి నీరు విడుదల చేసి తిరిగి వెళ్లగానే నీరు ఆగిపోయిందని సోషల్‌మీడియాలో దుష్ప్రచారం చేశారని, అమరావతి మునిగిపోయిందని, యూరియాకు తీవ్ర కొరత ఉందని తప్పుడు పోస్టులు పెట్టి ప్రజల్ని గందరగోళంలోకి నెట్టేందుకు ప్రయత్నించారని సీఎం గుర్తుచేశారు.

మిత్రపక్షాల్లో ఎవరిపై ఆరోపణలు వచ్చినా సమష్టిగా తిప్పికొట్టాలి

కూటమిలోని ఏ పార్టీ నాయకులపై ప్రతిపక్షం తప్పుడు ఆరోపణలు చేసినా మూడు పార్టీల నేతలూ సమష్టిగా తిప్పికొట్టాలని, ఆ పార్టీ నాయకుడిపై కదా విమర్శలొచ్చింది మనకెందుకులే అని మిగతావారు అనుకోకూడదని సీఎం స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్రమోదీ తల్లిపై రాహుల్‌గాంధీ వివాదాస్పద వ్యాఖ్యలు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌ని తప్పుబడుతూ సుగాలి ప్రీతి తల్లి పార్వతీబాయి చేసిన విమర్శలపై... తెదేపా నాయకులు స్పందించకపోవడంపై సీఎం అసంతృప్తి వ్యక్తంచేశారు. మూడు పార్టీలూ కలిసే మళ్లీ ఎన్నికలకు వెళ్లాలన్న విషయాన్ని

## ప్రత్యేక చట్టం తేవాలని మంత్రివర్గం నిర్ణయం
## విధివిధానాల రూపకల్పనకు ఉపసంఘం
## కూటమి నేతలపై తప్పుడు ఆరోపణల్ని సమష్టిగా తిప్పికొట్టాలన్న సీఎం



గుర్తుపెట్టుకోవాలని చెప్పారు. ప్రతిపక్షం చేస్తున్న అబద్ధపు ప్రచారాన్ని తిప్పికొట్టేందుకు వాట్సప్ గ్రూప్ ఏర్పాటుచేయాలని, దానిలో కూటమిలోని మూడు పార్టీల అధ్యక్షులు, మంత్రులు, ఆయా పార్టీల కీలక నేతలు సభ్యులుగా ఉంటారన్నారు. ఏ అంశాల్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్న పూర్తి సమాచారం వాట్సప్ గ్రూప్‌లో షేర్ చేస్తే... మంత్రులు, పార్టీల ముఖ్యనేతలు త్వరగా స్పందించేందుకు వీలవుతుందని సీఎం తెలిపారు. "సుగాలి ప్రీతి కుటుంబానికి మొదటినుంచీ నేను అండగా నిలబడ్డాను. నాపై వైకాపావాళ్లు తప్పుడు ప్రచారం చేయిస్తున్నారు. ఆ అబద్ధాల్ని తిప్పికొట్టాలి. ఇలాంటి అంశాల్లో శాఖాపరంగానూ వాస్తవాలు చెప్పాలి కదా" అని పవన్‌కల్యాణ్ ప్రస్తావించగా... దానిపై ముఖ్యమంత్రి స్పందిస్తూ ఆ వ్యాఖ్యలు చేశారు. రౌడీషీటర్ శ్రీకాంత్‌కి పెరోల్, సుగాలి ప్రీతి కేసు దర్యాప్తు వంటి అంశాలపై విమర్శలు వచ్చినప్పుడు అధికారులూ స్పందించి వాస్తవాలు చెప్పాలని, వారు మాట్లాడకపోవడం వల్ల ప్రభుత్వానికి నష్టం జరుగుతోందని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.

మంత్రులకు బాధ్యత లేదా?

"యూరియాపై కావాలనే వైకాపా రాజకీయం చేస్తోంది. సమస్య లేకపోయినా ఉన్నట్టు ప్రచారం చేసి రైతుల్ని గందరగోళంలోకి నెడుతోంది. వాళ్ల దుష్ప్రచారాన్ని మంత్రులు తిప్పికొట్టాలి కదా? మీకు బాధ్యత లేదా? క్షేత్రస్థాయిలో ఎక్కడికక్కడ మీరు వాస్తవాలు వివరిస్తే... నేను వివరణ ఇవ్వాల్సిన పరిస్థితి వచ్చేది కాదు కదా? మీ జిల్లాల్లో యూరియా అవసరం, ఎక్కువ లభ్యత ఉన్నచోటు నుంచి... లేని ప్రాంతాలకు తరలించడం వంటి అంశాల్ని మీరే పర్యవేక్షించాలి కదా? సమస్య నా శాఖది కాదని ఎవరికి వాళ్లు తప్పుకోవడం కుదరదు. ఎమ్మెల్యేలనూ సమన్వయం చేసుకుంటూ వైకాపా దుష్ప్రచారాలకు చెక్ పెట్టండి. పైపైన తిరుగుతామంటే కుదరదు" అని మంత్రులకు సీఎం క్లాస్ తీసుకున్నారు.

జీఎస్టీ వసూళ్లకు 100 రోజుల లక్ష్యం

సామాన్య ప్రజలకు ఎక్కువ ప్రయోజనం చేకూరేలా జీఎస్టీ శ్లాబ్‌లలో మార్పులు చేసినందుకు ప్రధాని నరేంద్రమోదీకి మంత్రి వర్గం అభినందనలు తెలిపింది. ఆదాయార్జన శాఖలన్నీ వందరోజుల లక్ష్యం పెట్టుకుని జీఎస్టీ వసూళ్లు పెంచాలని సీఎం ఆదేశించారు. గుంటూరు జిల్లా తురకపాలెంలో వరుస మరణాలపై పూర్తిస్థాయిలో అధ్యయనం చేసి, నివారణ చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. అక్రమ కట్టడాల క్రమబద్ధీకరణ పథకం (బీపీఎస్)పై చర్చ సందర్భంగా సీఎం మాట్లాడుతూ... ఇకపై అనుమతుల్లేని, అనధికార నిర్మాణాలపై కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు.

ఇన్‌ఛార్జి మంత్రులు చెప్పినట్టు వినాల్సిందే

కలెక్టర్లు మాట వినట్లేదని, డీఆర్‌సీ సమావేశం పెడదామంటే... మూడు నెలలకోసారే నిర్వహించాలని చెబుతున్నారని నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. దీనిపై ముఖ్యమంత్రి స్పందిస్తూ, ఎన్ని రోజులకోసారి సమావేశం పెట్టాలన్నది మంత్రి ఇష్టమని, కావాలంటే 15 రోజులకోసారైనా పెట్టుకోవచ్చని తెలిపారు. ఇన్‌ఛార్జి మంత్రులు చెప్పినట్టు వినాలని, వారితో సమన్వయం చేసుకోవాలని కలెక్టర్లకు ఆదేశాలు జారీచేయాల్సిందిగా సీఎస్‌కు సూచించారు.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

## ప్రజాశక్తి సీనియర్ రిపోర్టర్ - వలి సాహెబ్ ఆకస్మిక మృతి

### సంతాపం తెలిపిన ఎపిడబ్ల్యుజెఎఫ్

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టంబర్ 4)**
యర్రగొండపాలెం ప్రజాశక్తి సీనియర్ రిపోర్టర్ షేక్ వలి సాహెబ్ (50) ఆకస్మిక గుండెపోటుతో గురువారం మరణించారు. గత 30 సంవత్సరాలుగా ప్రజాశక్తి దినపత్రికలో పనిచేస్తున్నారు. స్వతహాగా ఆర్ఎంపీ డాక్టర్ అయిన వలి సాహెబ్ చుట్టుపక్కల ప్రాంతాలలో ఎంతో మందికి వైద్య సహాయం అందించాడు. ప్రజా సమస్యల పై అనేక వార్తలను ఆయన వెలుగులోకి తెచ్చారు. కష్టజీవులకు అండగా నిలిచాడు. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్‌లోను (తరువాయి 4లో...)

---

### ఓ సర్వే రిపోర్టు కోసం
### రూ.60 వేలు డిమాండ్
### రూ.50 వేలకు సెటిల్‌మెంట్ ?
### ఇదీ పొదిలి సర్వేయర్ అవినీతి లీలలు
### పత్రికల్లో చేతనైంది రాసుకోండంటూ హూంకరింపు
### తనకు రాజకీయ అండదండలు పుష్కలంగా ఉన్నాయంటూ భీకరాలు

# రిపోర్టు కావాలంటే
# చేయి తడవాల్సిందే...!

**(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టంబర్ 4)**
పొదిలి మండల తహశీల్దార్ కార్యాలయంలో సర్వేయర్ గురవయ్య అవినీతి లీలలు అన్నీ...ఇన్నీ కావు...ఆయన ప్రతి నిత్యం మార్కాపురం నుంచి వస్తుంటారు. ఇంటికి వెళ్ళే సమయానికి ఆయన జేబులు నిండాల్సిందే...! చేయి తడపందే సర్వే రిపోర్టు ఇచ్చే పరిస్థితి లేదు. పైగా ప్రతీ దానికి తనకు రాజకీయ అండదండలు పుష్కలంగా ఉన్నాయని, తాను మార్కాపురంలోనే ఉంటానని చెబుతున్నారు. వాస్తవానికి పొదిలి పట్టణంలోని విశ్వనాథపురంలో కొద్ది రోజుల క్రితం ఓ కుటుంబానికి చెందిన మహిళ మృతి చెందింది. దీంతో ఆ కుటుంబ పెద్ద తనకున్న ఆస్తిని తన ఇద్దరు కుమారులకు సమానంగా పంచి ఇచ్చేందుకు తనకున్న ఇంటి స్థలాన్ని కొలతలు వేసి రిపోర్టు ఇస్తే తాను తన పిల్లల పేరున సమానంగా వీలునామా చేయాలని సిద్ధపడ్డాడు. అయితే రాబోయే కాలంలో పిల్లలు ఇద్దరికి ఎలాంటి వివాదాలు రాకూడదని భావించిన ఆయన రెవెన్యూ సర్వేయర్‌ను కలిసి తన స్థలాన్ని పరిశీలించి ఉన్న స్థలం కొలతలు తెలియజేస్తూ రిపోర్టు అందించాలని సర్వేయర్‌ను ఆ పెద్ద మనిషి సంప్రదించాడు. వాస్తవానికి వీలునామా రాసుకోవడానికి విఆర్ఓ రిపోర్టు ఇస్తే సరిపోతుంది. కానీ ఆ పెద్దమనిషికి ఏమవుతుందోననే భయంతో సర్వేయర్‌ను కలిసి రిపోర్టు ఇవ్వాలని కోరాడు. ఆయన భయాన్ని సర్వేయర్ తన పెట్టుబడిగా మార్చుకున్నారు. ఏకంగా కొలతలు వేసి రిపోర్టు ఇచ్చినందుకు రూ.60 వేలు డిమాండ్ చేసినట్లు సమాచారం. అయితే కొద్ది రోజులు తిరిగి విసిగి వేసారిన సదరు బాధితులు ఎట్టకేలకు రూ.50 వేలకు ఒప్పందం చేసుకుని స్థానిక ఓబులశెట్టి వారి వీధిలో వారు మాట్లాడుకున్న రూ.50వేల నగదును సర్వేయర్‌కు అందజేశారు. ఈ విషయం ఆ నోట.....ఈ నోట పడి కొద్ది రోజుల క్రితం సోషల్ మీడియాలో సైతం హల్‌చల్ చేసింది. అయినా అతని వ్యవహారం మాత్రం మారలేదు. చేయి తడవనిదే పని చేయని పరిస్థితి నెలకొంది. ఇతని వ్యవహారం కార్యాలయంలో కూడా పెద్ద ఎత్తున చర్చ సాగుతోంది. కార్యాలయంలో కూడా ఏ పనికి కూడా సహకరించరనే ప్రచారం సాగుతోంది. మొత్తంగా సర్వేయరా మజాకా అనే రీతిలో ఆయన తీరు ఉంది. షణ్ముఖ వెలుగు దినపత్రిక ప్రతినిధి గురువారం ఆయనను కలువగా మీకు ఇష్టం వచ్చినట్లు రాస్తే చూస్తూ ఊరోకమని మీకు చేతనైంది చేసుకోమని బదులిచ్చారు... కలెక్టర్‌కు గాని ఇంకెవరికైనా గాని తాను సమాధానం చెప్పుకుంటానని మీకు చేతనైన వార్త రాసుకోండి నన్నేమి చేయలేరని స్పష్టం చేశారు. అంతే కాకుండా తాను మార్కాపురం కు చెందిన వాడినని తనకు రాజకీయ అండదండలు పుష్కలంగా ఉన్నాయని కార్యాలయంలో మాట్లాడినట్లు సమాచారం. ఇలాంటి అధికారుల పై ఈ పాటికే జిల్లా కలెక్టర్ ప్రత్యేక చర్యలు చేపడతున్నారు. మరి ఈ అధికారి పై ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే...!




---

# బీచ్ ఫెస్టివల్‌ను ఘనంగా నిర్వహించడానికి సహకారం అందించాలి

### జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి



**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, సెప్టెంబర్ 4)**
జిల్లాలో బీచ్ ఫెస్టివల్‌ను రాష్ట్ర స్థాయిలో ఘనంగా నిర్వహించ డానికి సహాయ సహకారాలు అందించాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి ఆక్వా పరిశ్రమల యాజమాన్యాన్ని కోరారు. గురువారం స్థానిక కలెక్టరేట్ లో ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా సూర్యలంకలో బీచ్ ఫెస్టివల్ ఏర్పాటు చేయడానికి ఆక్వా పరిశ్రమల యాజ మాన్యాలతో అధికారులతో జిల్లా కలెక్టర్ వెంకటమురళి మరియు శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో సూర్యలంక బీచ్ ను గోవాబీచ్ మాదిరిగా అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు తయారు చేస్తున్నామని ఆయన చెప్పారు. సూర్యలంకలో ఈ నెల 26, 27, 28 తేదీలలో మూడు రోజులు పాటు బీచ్ ఫెస్టివల్ నిర్వహించడానికి చర్యలు తీసుకున్నామనిఆయన చెప్పారు. బీచ్ ఫెస్టివల్ లో పర్యాటకులకు అనుకూలంగా అన్ని హంగులు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. బీచ్ ఫెస్టివల్ లో వాలీబాల్ పోటీలు, కబడ్డీ పోటీలను, ఫుడ్ కోర్టులను ఏర్పాటు చేస్తామని చెప్పారు. బీచ్ ఫెస్టివల్ సందర్భంగా సూర్యలంక బీచ్ లో రామపురం బీచ్ లో మూడు రోజుల పాటు సాంస్కృతి కార్యక్రమా లు ఆటల పోటీలు నిర్వహిస్తామని చెప్పారు. రాష్ట్రంలో ప్రజలందరూ జిల్లాలోని ప్రజలందరూ సంతోషంగా కుటుంబ సమేతంగా బీచ్ ఫెస్టివల్ కు వచ్చే విధంగా ఏర్పాటు చేయాలన్నారు. (తరువాయి 4లో...)

---

# అందని ద్రాక్షలా ఇసుక



**(షణ్ముఖ వెలుగు, కొండపి, సెప్టెంబర్ 4)**
కూటమి ప్రభుత్వం ప్రజలకు అందిస్తామని చెబుతున్న ఉచిత ఇసుక ప్రజలకు అందని ద్రాక్ష లాగా మారింది. కొండపి నియోజకవర్గంలోని కొండేపి, అనకర్లపూడి మండల పరిధిలోని మూసీ నది వాగు వద్ద, మండల పరిధిలోని వేంపాడు ఇసుక రీచ్‌లలో కొంత మంది నాయకులు ప్రభుత్వ నిబంధన విరుద్ధంగా అధికార పార్టీ నేతల 4



---

# గుండెపోటుతో
## ప్రజాశక్తి విలేకరి వలీసాహెబ్ మృతి



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టంబర్ 4)**
అభ్యుదయ వాది, సామాజిక స్రహ కలిగిన యర్రగొండపాలెం ప్రజాశక్తి విలేకరి షేక్ వలీసాహెబ్ (50) గురువారం గుండెపోటుతో మృతి చెందారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. ఆర్ఎంపి వైద్యునిగా కూడా రాణించిన డాక్టర్ వలీ సాహెబ్ అందరి హృదయాలకు దగ్గరయ్యాడు. ప్రజల పక్షంగా నిలుస్తున్న 'ప్రజాశక్తి' తెలుగు దినపత్రికలో యర్రగొండపాలెం విలేకరిగా సుదీర్ఘ కాలంగా పనిచేస్తున్నారు. పత్రికా రంగంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. సహచర మీడియా మిత్రులందరితో సఖ్యతగా ఉండేవారు. ఎక్కడ ఏమి జరిగినా క్షణాల్లో సమాచారం వలీసాహెబ్‌కు తెలుస్తుంది. ఆ ప్రాంతంలో వలీసాహెబ్ ప్రజలతో ఉన్న పరిచయాలు అలాంటివి. బడుగు, బలహీన వర్గాలకు న్యాయం చేసే దిశగా ఎన్నో కథనాలు ప్రజాశక్తి పత్రిక ద్వారా వెలుగులోకి తీసుకువచ్చారు. అనేక సమస్యలను పరిష్కరించగలిగారు. ప్రజాశక్తి పత్రిక అభివృద్ధికి విశేష కృషి చేశారు. సిపిఎం నేతగా కొనసాగారు. పీడిత ప్రజల పక్షాన ఆందోళనలు చేశారు. యర్రగొండపాలెంలో పేదల కోసం కొప్పుకొండ ఇళ్ల స్థలాల కొరకు సిపిఎం నిర్వహించిన పోరాటంలో వలీసాహెబ్ కీలకంగా వ్యవహరించారు. ఆ ఉద్యమాన్ని అన్నీ తానై నడిపించాడు. ఆ పోరాటం సుమారు 350 మంది పేదలకు నీడ కల్పించడం జరిగింది. గుంటూరు జిల్లా గుమ్మనంపాడులో డాక్టర్ షేక్ వలిసాహెబ్ జన్మించాడు. విద్యాభ్యాసం యర్రగొండపాంలో కొనసాగింది. చదువు పూర్తయిన తరువాత యర్రగొండపాలెంలోనే స్థిరపడ్డారు. వైద్యం పై ఆసక్తి కలిగిన వలీసాహెబ్ ఆర్ఎంపి వైద్యునిగా మంచి పేరు గడించాడు. పేదలకు తక్కువ ఖర్చుతో వైద్య సేవలు అందించేవారు.

**సిపిఎం సంతాపం :** యర్రగొండపాలెం ప్రజాశక్తిలో సీనియర్ పాత్రికేయులుగా కొనసాగుతున్న డాక్టర్ షేక్ వలీసాహెబ్ అకాల మరణానికి సిపిఎం ప్రగ సంతాపం తెలిపింది. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు దగ్గుపాటి సోమయ్య, యర్రగొండపాలెం సిపిఎం శాఖ కార్యదర్శి సత్యనారాయణ, సిపిఎం నాయకులు అమీర్ బాష, మార్కాపురం ప్రజాశక్తి డివిజన్ కో ఆర్డినేటర్ అల్లు వీరారెడ్డి, రైతు సంఘం మార్కాపురం డివిజన్ నాయకులు గంగిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి తదితరులు వలీసాహెబ్ భౌతికాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. వలీసాహెబ్ మృతికి కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి అంద్రా మాల్యాద్రి ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు.

**వైపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ సంతాపం :** యర్రగొండపాలెం ప్రజాశక్తి విలేకరి డాక్టర్ వలీసాహెబ్ మృతి బాధాకరమని యర్రగొండపాలెం నియోజకవర్గ ఎమ్మెల్యే, (తరువాయి 4లో...)

# బీచ్ ఫెస్టివల్‌ను ఘనంగా నిర్వహించడానికి సహకారం అందించాలి





బీచ్ ఫెస్టివల్స్ కు వచ్చే వారిని నిరాశ పరచకుండా తృప్తికరంగా సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ఆయన అధికారులకు సూచించారు. బాపట్లలో బీచ్ ఫెస్టివల్ సందర్భంగా ఈ నెల 27వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వస్తారని ఆయన తెలియ జేశారు. సూర్యలంకలో మూడు రోజులు పాటు బీచ్ ఫెస్టివల్ నిర్వహించడానికి ఆక్వా పరిశ్రమ యాజమానులు ప్రాసెసింగ్ యూనిట్ల యాజమాన్యాలు సహకరించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో పాల్గొన్న బాపట్ల శాసనస భ్యులు వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ బాపట్ల సూర్యలంక బీచ్ ను అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం రూ.97 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయడం జరిగిందని ఆయన చెప్పారు ఇప్పటికే రూ.50 కోట్ల మేర పనులకు టెండర్లు పిలవడం జరిగిందని ఆయన చెప్పారు. సూర్యలంక బీచ్ ను గోవా బీచ్ మాదిరిగా అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకుంటా మన్నారు. ఇప్పటికే బాపట్లలో 200 రిసార్టు ఆరు స్టార్ హెూటల్స్ ఉన్నాయని రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి చెందుతాయని ఆయన చెప్పారు. బీచ్ ఫెస్టివల్ నిర్వహించడానికి రాయల్ మెరైన్స్ సంస్థ నుండి, ఆక్వా పరిశ్రమ నుండి రూ.45 లక్షల రూపాయలు నిధులను ఇస్తామని ఈ సందర్భంగా ఆయన తెలియ జేశారు. ఆక్వా పరిశ్రమల యజమానులు ప్రోసెసింగ్ పరిశ్రమల యజమానులు బీచ్ ఫెస్టివల్స్ కు సహకరించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఇన్ ఛార్జి జాయింట్ కలెక్టర్ జి.గంగాధర్ గౌడ్, జిల్లా పంచాయతీ అధికారి అధికారి ప్రభాకర్, మత్స్యశాఖ జేడీ నాయక్, జిల్లా టూరిజం అధికారి నాగిరెడ్డి, బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి గ్లోరియా, చీరాల రెవిన్యూ డివిజనల్ అధికారి చంద్రశేఖర్, బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి, ఆక్వా పరిశ్రమల యజ మానులు, ప్రాసెసింగ్ యూనిట్ల యజమానులు, తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో ప్రజాశక్తి విలేకరి వలీసాహెబ్ మృతి

వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి తాటిపర్తి చంద్రశేఖర్ గురువారం ఓ ప్రకటనలో విచారం వ్యక్తం చేశారు. వలీసాహెబ్ ప్రజల పక్షాన నిలిచిన జర్నలిస్టుగా పేరు గడించారన్నారు. పేదల పక్షాన నిలబడి ఎన్నో పోరాటాలు చేసి వారికి తన వంతు సహాయ సహకారాలు అందించేవారన్నారు. ఓ వైపు పత్రికా రంగంలో మరో వైపు వైద్య రంగంలో మంచి సేవలు అందించిన మహెూన్నత వ్యక్తిగా వలీసాహెబ్ నిలిచారన్నారు. పత్రికా రంగంలో వలీ సాహెబ్ లేని లోటు ఎవరూ తీర్చలేనిదని తెలిపారు. వలీసాహెబ్ కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు.

**టిడిపి ఇన్‌ఛార్జి ఎరిక్షన్‌బాబు సంతాపం**

యర్రగొండపాలెం ప్రజాశక్తి విలేకరి డాక్టర్ వలీసాహెబ్ మృతి బాధాకరమని తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు ఓ ప్రకటనలో విచారం వ్యక్తం చేశారు. వలీసాహెబ్ ప్రజల పక్షాన నిలిచిన జర్నలిస్టుగా పేరు గడించారన్నారు. పత్రికా రంగంలో వలీ సాహెబ్ లేని లోటు ఎవరూ తీర్చలేనిదని తెలిపారు. వలీసాహెబ్ కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు.

**సిపిఐ సంతాపం**

ప్రజాశక్తి విలేకరి వలీసాహెబ్ మృతికి సిపిఐ సంతాపం ప్రకటించింది. సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కష్ణగౌడ్, సీనియర్ సిపిఐ నాయకులు టిసిహెచ్ చెన్నయ్య, పలువురు కార్మిక, ప్రజా సంఘాల నాయకులు, అంగన్ వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ యర్రగొండపాలెం ప్రాజెక్టు కార్యదర్శి మల్లేశ్వరి, సీతామహాలక్ష్మి సంతాపం తెలిపిన వారిలో ఉన్నారు.

# ప్రజాశక్తి సీనియర్ రిపోర్టర్ - వలి సాహెబ్ ఆకస్మిక మృతి

ఆయన క్రియాశీలకంగా వ్యవహరించారు. ఆయన మృతికి జర్నలిస్టు సంఘాలు, రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల నాయకులు సంతాపం తెలియజేశారు. ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వి భక్తవత్సలం, మాజీ ప్రకాశం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గొట్టిపాటి నాగేశ్వరరావు, ఎస్ వి బ్రహ్మం, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కరిముల్లా, దాసరి సునీల్, ఉపాధ్యక్షులు ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్, ట్రెజరర్ కోటయ్య, ప్రజాశక్తి స్టాఫ్ రిపోర్టర్ రాజు, ఇతర మీడియా ప్రతినిధులు సంతాపం వ్యక్తం చేశారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# అందని ద్రాక్షలా ఇసుక



అండదండలతో భారీ యంత్రాలు, జెసిబి సాయంతో రాత్రి పగలు తేడా లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలని కొండపి నియోజకవర్గ ప్రజలు కోరుకుంటున్నారు.

## ఎరువుల కృత్రిమ కొరత సృష్టించి రైతులకు ఇబ్బంది కలిగిస్తే ఉపేక్షించేది లేదు



(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 4)

ఎరువుల కృత్రిమ కొరత సృష్టించి రైతులకు ఇబ్బంది కలిగిస్తే ఉపేక్షించేది లేదని పొదిలి సిఐ టి వెంకటేశ్వర్లు, ఎస్ఐ వి వేమనలు హెచ్చరించారు. పొదిలి సర్కిల్ కార్యాలయంలో గురువారం పట్టణంలోని ఎరువుల దుకాణాల యజమాలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎరువుల దుకాణాల యజమానులు నిబంధనలకు అనుగుణంగా వ్యాపారాలు చేసుకోవాలని, లేకుంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సందర్భంగా పలు సలహాలు, సూచనలు చేశారు.

# గ్రామీణ ప్రాంతాలకు శుద్ధి తాగునీరు అందించడంలో 'హర్ ఘర్ జల్' పథకం వేగవంతం






(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, సెప్టెంబర్ 4)

జిల్లాలో కేంద్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా మంజూరు చేసిన 'హర్ ఘర్ జల్ జీవన్ మిషన్' పనులను వేగవంతం చేయాలని ఇన్‌ఛార్జ్ జాయింట్ కలెక్టర్ జి.గంగాధర్ గౌడ్ అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలో జల జీవన్ మిషన్ పథకం అమలు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జీ. గంగాధర్ గౌడ్ మాట్లాడుతూ, జిల్లాలో ప్రతి ఇంటికి శుద్ధి తాగునీరు అందించడం ప్రధాన లక్ష్యమని చెప్పారు. పనుల నాణ్యత విషయంలో రాజీపడకుండా, గ్రామీణ ప్రాంత ప్రజలకు పరిశుభ్రమైన తాగునీరు అందించడంలో అధికారులు చురుకుగా పని చేయాలని ఆయన సూచించారు. అలాగే, పనులను నిర్ణీత గడువులో పూర్తి చేయడం, గ్రామస్థాయి సమస్యలను తక్షణమే పరిష్కరించడం, ప్రజలతో సమన్వయం సాధించడం ద్వారా పథకం విజయానికి కృషి చేయాలని ఆయన హితబోధన ఇచ్చారు. అనంతరం, 2028 మార్చి నాటికి ప్రతి ఇంటికి తాగునీటి సరఫరా అందించడానికి అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఇ అనంతరాజు, ఐసీడీఎస్ పిడి శ్రీనివాస్, డిపివో ప్రభాకర్, %×జణూ% పిడి రాధా మాధవి, డ్వామా పిడి విజయలక్ష్మి, తదితర అధికారులు పాల్గొన్నారు.

# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడు ఎస్‌విఎల్ నారాయణరావు

(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, సెప్టెంబర్ 4)







హనుమంతునిపాడు మండలం పెదగొల్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ వృత్తిని స్వీకరించి సమాజానికి విశేష సేవలందిస్తున్న గణిత ఉపాధ్యాయుడిగా పనిచేయుచున్న ఎస్‌విఎల్ నారాయణరావు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డుకు ఎంపిక అయ్యారు. వేసవిలో విద్యార్థులుకు ఉచితంగా బాడ్మింటన్ శిక్షణ, వేద గణితంలోని చిట్కాలను ఉపయోగించి సులువు పద్ధతిలో విద్యార్థులకు గణితం బోధించుట, కాంప్లెక్సు సమావేశాల్లో, ఉన్నత పాఠశాలలో గణితావధానం నిర్వహించి గణిత ఉపాధ్యాయుల్లో వినూత్న బోధనా పద్ధతులను పెంపొందించుట, మండల స్థాయి, జిల్లా స్థాయిలో నిర్వహించే విద్యాగ్ వైజ్ఞానిక ప్రదర్శనల్లో విద్యార్థులకు శిక్షణ ఇచ్చి విజేతలుగా నిలిపి వారిలో ఆత్మ విశ్వాసం పెంపొందించే కృత్యాలను చేయించుట, మానసిక వికలాంగులకు ప్రతి ఆదివారం అల్పాహారం అందించి వారికి తోడ్పాటు ఇవ్వడం, ఆసుపత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేయుట, గోసంరక్షణ కోసం గోవులకు గ్రాశాన్ని అందించుట వంటి సామాజిక కార్యక్రమాలు చేయడం వల్ల నారాయణ రావుకి ఈ అవార్డ్ లభించింది. సెప్టెంబర్ 5న కలెక్టర్ భవనంలో జరిగే ఉపాధ్యాయ దినోత్సవం రోజున జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా నారాయణరావు ఈ అవార్డ్‌ను అందుకుంటారు. ఆయనకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పురస్కారం వచ్చినందుకు, కనిగిరి డివిజన్ డిఎస్పీ సాయి యశ్వంత్ ఈశ్వర్, పుర ప్రముఖులు, హనుమంతునిపాడు పెద్దిరాజు, ఎంఈఓ 2 రమణయ్య, సంఘం నాయకులు టి కిషోర్‌బాబు, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, కె రామశర్మ, మాధవశర్మ, టి పెద్దిరెడ్డి, సంజీవ్ , రమాశ్రీ, ఉపాధ్యాయ బృందం బ్రాహ్మణ సంఘ నాయకులు ధూళిపాళ్ల వీర భద్రయ్య, సంగరాజు మనోజ్, మొదలగు వారు నారాయణరావు కి అభినందనలు తెలిపారు. పెదగొల్లపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు యం నారాయణరెడ్డి, సహ ఉపాధ్యాయులు చెన్నారెడ్డి, నారాయణమ్మ, జాన్సన్ ఐసాక్, రాఘవయ్య, ఉమ, రమణయ్య, నారాయణను శాలువాతో సత్కరించి మిఠాయిలు తినిపించి అభినందించారు.

# మరో 500 మెట్రిక్ టన్నుల నల్లబర్లీ పొగాకు కొనుగోలు చేసేలా అనుమతించాలి

కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా






(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 4)

జిల్లాలో మరో 500 మెట్రిక్ టన్నుల నల్లబర్లీ పొగాకు కొనుగోలు చేసేలా అనుమతించాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ గురువారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వివిధ అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టరుతో పాటు జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ, వివిధ శాఖల జిల్లా అధికారులు ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అనుమతించిన 1000 మెట్రిక్ టన్నుల నల్లబర్లి పొగాకును మార్క్‌ఫెడ్ ద్వారా జిల్లాలో కొనుగోలు చేశామన్నారు. దీనికి సంబంధించి రూ.7.70 కోట్లను రైతులకు చెల్లించామన్నారు. మరో 500 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం అనుమతించాలని ఆమె కోరారు. ఇందుకు సంబంధించి ప్రభుత్వానికి ఇప్పటికే ప్రతిపాదనలు పంపామన్నారు. జిల్లాలో యూరియాకు సంబంధించి ఎలాంటి సమస్యా లేదని కలెక్టర్ తెలిపారు. రైతు సేవా కేంద్రాలు ( ఆర్. ఎస్.కే), ప్రైవేటు డీలర్ల ద్వారా రైతులకు పూర్తిస్థాయిలో యూరియాను అందుబాటులో ఉంచామన్నారు. ప్రతిరోజు ఆయా కేంద్రాలలో నిలువ ఉన్న యూరియా వివరాలను డిస్ప్లే చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఆమె చెప్పారు. జిల్లాలో ఏర్పాటు చేయనున్న రిలయన్స్ కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్లాంట్ల కోసం అవసరమైన భూమిని త్వరలోనే సంబంధిత యాజమాన్యానికి అప్పగించేలా చర్యలను వేగవంతం చేసినట్లు కలెక్టర్ తెలిపారు. భూగర్భ నీటిమట్టం పెంచేందుకు ఉపాధి హామీ పథకం ద్వారా అవసరమైన నిర్మాణాలు చేపట్టేందుకు, మైనర్ ఇరిగేషన్ చెరువులను అభివృద్ధి చేసేందుకు అవసరమైన ప్రణాళికలను కూడా సమగ్రంగా రూపొందిస్తున్నట్లు సి.ఎస్.కు వివరించారు. కాగా, దీనితోపాటు ప్రభుత్వం అందిస్తున్న వివిధ సేవల పట్ల ప్రజలలో సానుకూల అభిప్రాయం వ్యక్తం అయ్యేలాగా జిల్లా యంత్రాంగం నిరంతరం పర్యవేక్షించాలని సిఎస్ ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డిఆర్ఓ బి చిన ఓబులేసు, ఇరిగేషన్ ఎస్ఈ వరలక్ష్మి, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు, డీఎంహెచ్వో వెంకటేశ్వర్లు, డిసిహెచ్ఎస్ శ్రీనివాస నాయక్, డిపిఓ వెంకటేశ్వరరావు, జడ్పీ సీఈవో చిరంజీవి, మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్ హరికృష్ణ, ఒంగోలు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు, డిఆర్డిఏ పిడి నారాయణ, మీకోసం ఆడిట్ విభాగ నోడల్ ఆఫీసర్ శ్రీధర్‌రెడ్డి, భూగర్భ నీటి వనరులశాఖ అధికారులు పాల్గొన్నారు.



# జార్జి ఇంజనీరింగ్ అటానమస్ కళాశాలలో విద్యార్థులకు ప్రేరణ కార్యక్రమం

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, సెప్టెంబర్ 4)



జార్జి ఇంజనీరింగ్ అటానమస్ కళాశాలలో మొదటి సంవత్సరం బిటెక్ విద్యార్థులకు ప్రేరణ కార్యక్రమం స్థానిక డాక్టర్ శ్యామ్యూల్ జార్జ్ అటానమస్ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం మొదటి సంవత్సరం బిటెక్ విద్యార్థులకు ప్రేరణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మార్కాపూర్ డివిజనల్ ఫారెస్ట్ అధికారి శ్రీ సందీప్ కృపాకర్ గుండాల ఐఎఫ్ఎస్ విచ్చేసి విద్యార్థులకు ప్రేరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథి సందీప్ గారి సందేశంలో విద్యార్థులకు సమయపాలన గోల్ సెట్టింగ్ అనే అంశాలతో పాటు ఇంజనీరింగ్ అంటే ఏమిటి ప్రస్తుత సమాజం ఇంజనీరింగ్ విద్యార్థుల నుంచి ఎటువంటి పరిష్కారాలు కోరుతుందో విద్యార్థులకు వివరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత విద్యార్థి లోకం ఇన్ఫర్మేషన్ ఓవర్ లోడ్ స్థితిలో ఉందని మరి జీవితంలో రాణించాలంటే డిజిటల్ సన్యాసం మంచి మార్గమని ,ఎవరైతే మొబైల్ ఫోన్ వినియోగాన్ని తగ్గిస్తారో వాళ్ళు భవిష్యత్తులో రాణించగలరని వారు తెలియజేశారు .అదే విధంగా విద్యార్థులు ఫిజికల్ మరియు మెంటల్ హెల్త్ ను కూడా అభివృద్ధి చేసుకోవాలని హితవు పలికారు . అలవాట్లు అనేవి చాలా పవర్ఫుల్ అని మంచి అలవాట్లను అలవర్చు కొని విద్యార్థి దశలో రాణించాలని విద్యార్థులకు తెలియజేశారు.అంతే కాకుండా ప్రతి విద్యార్థి లిబరల్ మైండ్, ఓపెన్ మైండ్ అన్ని పరిస్థితులను అన్ని కల్చర్స్ ను అర్థం చేసుకొని సోషల్ ఇంజనీరింగ్ చేయాల్సిన అవసరం ఉందని తెలియజేశారు. ప్రస్తుతం విద్యార్థులకు చదవు ఒక్కటే ముఖ్యమని మరి చెడు రిలేషన్షిప్ ద్వారా సమయాన్ని డబ్బును మరియు శక్తిని కూడా వృధా చేసుకుంటారని , విద్యార్థులు అటువంటి రిలేషన్ షిప్స్ లో ఉండకూడదని కోరారు.మొత్తం 300 మంది నూతనంగా కళాశాలలో బీటెక్ చేరిన విద్యార్థులు ఈ కార్యక్రమంలో మంచి ప్రేరణ పొందారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డీన్ అకాడమిక్స్ వివిధ విభాగాధిపతులు మరియు ఫస్ట్ బీటెక్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని మంచి ప్రేరణ పొందారు.

# ప్రతి ఒక్కరూ శక్తి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి

(షణ్ముఖ వెలుగు, నాగులుప్పలపాడు, సెప్టెంబర్ 4)

నాగులుప్పలపాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామ మహిళా పోలీసులతో సమావేశాన్ని ఒంగోలు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్.శ్రీకాంత్ బాబు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐ మాట్లాడుతూ గ్రామస్థాయిలో ఉన్నటువంటి మహిళలలో భద్రత గురించి తెలియజేస్తూ ప్రతి ఒక్కరూ శక్తి యాప్ని డౌన్లోడ్ చేసుకునే విధంగా ప్రతి మహిళకు తెలియజేయాలని, అదేవిధంగా పిల్లల్ని ఎడల ఎవరన్నా సతాయిస్తూ ఉంటే, వారి దృష్టికి తీసుకురావాలని, అదేవిధంగా గ్రామాలలో ఓపెన్ డ్రింకింగ్ పేకాట మొదలైన అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించిన సమాచారాన్ని ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగులప్పలపాడు పోలీస్ స్టేషన్ ఎస్ఐ రజియా సుల్తానా, సిబ్బంది, మహిళా పోలీసులు పాల్గొన్నారు.





# పెద్ద పట్టపుపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం






(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 4)

మండలంలోని చాకిచెర్ల, పెద్ద పట్టపు పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. మొట్ట మొదటి సారిగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి హెడ్మాస్టర్ ఉపాధ్యాయ సిబ్బంది పూలమాల అలంకరణ చేశారు. అనంతరం పాఠశాలలో సీనియర్ టీచర్స్ అయినటువంటి, గాబ్రియల్ శామ్యూల్, బాలయ్య, మురళిలకు సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎస్కే సలీం భాష, స్కూల్ కమిటీ చైర్మన్ వాయల తిరుపతిరావు, స్టాఫ్ సెక్రటరీ సుదర్శి భాస్కరరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యా వనరుల కేంద్రం వద్ద ఉపాధ్యాయ దినోత్సవం



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 4)

మండల విద్యాశాఖ, ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య సంయుక్త ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం ఉలవపాడులోని మండల విద్యా వనరుల కేంద్రం వద్ద ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమం మండల విద్యాశాఖ అధికారి పీవీవీ రత్నం అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఉపాధ్యాయ వృత్తి ఔన్నత్యాన్ని గురించి అదేవిధంగా ఉపాధ్యాయులు చేసిన గొప్ప సేవలు గురించి తెలిపారు. ఇందులో భాగంగా మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికైన జి రాంబాబు, పీవీ రత్నకుమారి, డి వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు, ఎం అరుణకుమారీలను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి పివి రమణయ్య, అన్ని ఉపాధ్యాయ సంఘాల నాయకులు, మండలంలోని ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు అందరూ పాల్గొన్నారు.


# 7న అటవీ శాఖ ఉద్యోగాలకు స్క్రీనింగ్ పరీక్షలు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 4)

అటవీ శాఖలోని ఫారెస్ట్ బీట్ ఆఫీసర్, అసిస్టెంట్ బీట్ ఆఫీసర్, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ పోస్టులను భర్తీ చేసేందుకు ఈనెల 7వ తేదీ జరిగే స్క్రీనింగ్ పరీక్షల కోసం జిల్లా కేంద్రమైన ఒంగోలు, దాని శివారులోని 10 కాలేజీలను అధికారులు గుర్తించారు. ఈ పరీక్షలు సజావుగా జరిగేందుకు తీసుకోవాల్సిన చర్యలపై గురువారం డిఆర్ఓ బి చిన ఓబులేసు అధ్యక్షతన ఏపీపీఎస్సీ అధికారుల సమక్షంలో ప్రకాశం భవనములో సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఫారెస్ట్ బీట్ ఆఫీసర్, అసిస్టెంట్ బీట్ ఆఫీసర్ పోస్టులకు 7052 మంది, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ పోస్టులకు 1153 మంది అభ్యర్థులు జిల్లా నుంచి పోటీ పడుతున్నారు. ఆఫ్ లైన్ పద్ధతిలో ఉదయం, మధ్యాహ్నం రెండు పూటలూ ఈ పరీక్షలు జరుగుతాయి. అభ్యర్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలను ఆయా కేంద్రాల్లో ఏర్పాటు చేసేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని డీఆర్వో ఆదేశించారు.

# జిల్లా ఆర్యవైశ్య సంఘం ప్రమాణ స్వీకారోత్సవానికి మాజీ మంత్రి శిద్దా రాఘవరావుకు ఆహ్వానం





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 4)

ఈ నెల 14వ తారీఖున ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షునిగా దర్శికి చెందిన బొగ్గవరపు సుబ్బారావు ఆదివారం ఉదయం 10 గంటలకు దర్శి పట్టణంలో శ్రీ శ్రీనివాస పద్మావతి కళ్యాణ మండపం నందు ప్రమాణస్వీకారం చేయుచున్న సందర్భంగా మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘం మహిళా అధ్యక్షురాలు శిద్దా లక్ష్మి పద్మావతిని ముఖ్య అతిధులుగా ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి హాజరవ్వాలని కోరుతూ ఆహ్వాన పత్రికను గురువారం అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఆర్గనైజింగ్ సెక్రటరీ పల్లపోతు వెంకటేశ్వర్లు, మాజీ ప్రధాన కార్యదర్శి జలదంకి వెంకటకృష్ణారావు, నూతన ప్రకాశం జిల్లా అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారోత్సవం చేయబోతున్న బొగ్గవరపు సుబ్బారావు, ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ మువ్వల శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు సింగంశెట్టి మల్లి, మల్లికార్జున, ఇతర ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

# క్విస్ ఇంజనీరింగ్ కళాశాలకు ఎన్ఐఆర్ ఎఫ్ ర్యాంకింగ్

### వరుసగా నాలుగోసారి చోటు

### జాబితా విడుదల చేసిన మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 4)

ఒంగోలులోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాల ఉన్నత విద్యాసంస్థల ర్యాంకింగ్ లో వరుసగా నాలుగో సారి సత్తాచాటింది. కేంద్ర విద్యాశాఖ గురువారం విడుదల చేసిన ర్యాంకింగ్స్ జాబితాలో క్విస్ ఇంజినీరింగ్ కళాశాల జాతీయస్థాయిలో 201 - 300 బ్యాండ్ లో నిలిచినట్లు విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ శ్రీ గాయత్రి తెలియజేశారు. టీచింగ్, లెర్నింగ్, రీసెర్చ్ అండ్ ప్రొఫెషనల్ ప్రాక్టీస్, గ్రాడ్యుయేషన్ ఔట్ కమ్, క్వాలిటీ ఆఫ్ ఫ్యాకల్టీ తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని కేంద్ర విద్యాశాఖ ఈ ర్యాంకులు కేటాయిస్తుంది. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు రిసెర్చ్ లో కూడా అద్భుతమైన శిక్షణ క్విస్ కళాశాల ఇస్తుందని సూర్య కల్యాణ్ చక్రవర్తి అన్నారు. ఎన్ ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్స్ లో వరుసగా చోటు దక్కడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. క్విస్ కళాశాలలో విద్యార్థులకు అందిస్తున్న ప్రత్యేక ట్రైనింగ్ అండ్ ప్లేస్ మెంట్స్ శిక్షణ, రిసెర్చ్ వర్క్ తదితర అంశాలకు గాను రాష్ట్ర స్థాయిలో సైతం ఎన్నో అవార్డులను పొంది, ఉత్తమ కళాశాలగా నిలిచిందని ప్రిన్సిపల్ డాక్టర్ వైవి హనుమంతరావు అన్నారు.

# వైసీపీ జిల్లా వాణిజ్య విభాగ సెక్రటరీగా వేమూరి వెంకటేశ్వర్లు (వెంకన్న



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 4)

వైఎస్ఆర్సిపి అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో కందుకూరు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ సూచనతో ఉలవపాడు మండలంలో మొట్ట మొదటి సారిగా వైశ్య సామాజిక వర్గానికి గుర్తింపు తెచ్చే విధంగా వైఎస్ఆర్సిపి జిల్లా వాణిజ్య విభాగ సెక్రెటరీగా వేమూరి వెంకటేశ్వర్లు (వెంకన్న)ను నియమించారు. కందుకూరు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్‌కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నామని రాష్ట్ర వైయస్సార్సీపి సంయుక్త కార్యదర్శి వెలిచెర్ల ధనకోటి తెలిపారు.

# విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 4)

విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యమైందని, సెప్టెంబర్ 6 చలో విజయవాడకు విద్యార్థులు తరలిరావాలని ఆగస్టు 28 నుండి సెప్టెంబర్ 4వరకు జిల్లా వ్యాప్తంగా విద్యా పరిరక్షణ సైకిల్ యాత్రను 380 కిలోమీటర్లు సాగింది. కాగా ముగింపు సందర్భంగా ఒంగోలులోని సెయింట్ జేవిఎస్ పాఠశాల నుండి సైకిళ్లతో రంగాభవన్ వరకు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో డివైఎఫ్ఐ, ఐద్వా, సిఐటియు, కేవీపీఎస్, ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు స్వాగతం పలుకుతూ అభినందనలు తెలియజేశారు. రంగా భవన్ నందు ముగింపు సభ నిర్వహించారు. రంగాభవన్ నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించి, జిల్లా డి ఆర్ వో కు వినతి పత్రం ఇచ్చారు. ముగింపు సభకు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బండి వీరాస్వామి అధ్యక్షత వహించగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు సిహెచ్ వినోద్‌లి మాట్లాడుతూ..విద్యారంగ సమస్యలు పరిష్కారం చేయాలని ఎన్నికల సందర్భంగా విద్యార్థులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 28 నుండి సెప్టెంబర్ 4 వరకు 8 రోజులు పాటు జిల్లా వ్యాప్తంగా సైకిల్ తొక్కుతూ, విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకుంటూ, ప్రభుత్వ విధానాల కారణంగా విద్యార్థులకు ఎదురవుతున్న సమస్యలను అధ్యయనం చేస్తూ ఈ విద్యా పరిరక్షణ సైకిల్ యాత్ర జరిగింది. ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయని కారణంగా విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు. నూతన జాతీయ విద్యా విధానం పేరుతో పేద విద్యార్థులకు ప్రాథమిక విద్యను దూరం చేస్తున్నారు దానికి బలైన గ్రామాలను విద్యార్థులను ఈ యాత్ర నేరుగా సందర్శించింది. సంక్షేమ హాస్టల్లో మెస్ చార్జీలు చాలక ఇబ్బందులు పడుతున్నారు, మౌలిక సదుపాయాలు లేకపోవడం, సిబ్బందిని రిక్రూట్మెంట్ చేసుకోకపోవడం వలన హాస్టల్లు సంక్షోభంలో నడుస్తున్నాయి. ఇదే తరహాలో కొనసాగితే ఐదేళ్లలో హాస్టల్లో మూతపడే అవకాశం ఉంది. అధికారంలోకి రాగానే పీజీకి రియంబర్స్మెంట్ కల్పిస్తానని చెప్పిన విద్యాశాఖ మంత్రి ఇప్పుడు నోరు మెదపకపోవడం విడ్డూరంగా ఉంది. ప్రకాశం జిల్లాను వెనకబడిన జిల్లాగా కేంద్ర ప్రభుత్వం గుర్తించినా ఈ జిల్లాలో విద్యారంగాన్ని అభివృద్ధి చేయడంలో పాలకుల నిర్లక్ష్యంగా ఉన్నారు. ప్రకటించిన యూనివర్సిటీ ,ట్రిపుల్ ఐటి ,మార్కాపురం మెడికల్ కాలేజీ నిర్మాణం ఆగిపోయాయి. ఎప్పటికైనా ప్రభుత్వం గత ప్రభుత్వాన్ని విమర్శించడం మానుకొని విద్యారంగం పట్ల దృష్టి సారించాలని డిమాండ్ చేస్తున్నాం.



విద్యాశాఖ మంత్రి ఈ శాఖ అభివృద్ధి కోసం సమయం కేటాయించాలి, చర్చల పేరుతో కాలయాపన మానుకుని సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

### 6న జరిగే చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి

విద్యారంగ సమస్యల పరిష్కారానికి పలు దఫాలుగా కార్యక్రమాలకు పిలుపునివ్వగా చర్చల పేరుతో కాలయాపన చేస్తూ ఉన్నారు ఎప్పటికైనా విద్యారంగ సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ విజయవాడలో జరిగే ధర్నా కార్యక్రమానికి విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా డిఆర్ఓకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కే విజయ్ నాయకులు అరుణ్ ,ఆనంద్, సాయి, గంగాంజి, రాజశేఖర్, ఏఫ్రేమ్, ఐద్వా జిల్లా కార్యదర్శి కె.రమాదేవి, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కె బాబు కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి రైతు సంఘం జిల్లా కార్యదర్శి వి.బాలకోటయ్య, సిఐటియు నాయకులు చీకటి శ్రీనివాసరావు, టి మహేష్, డీవైఎఫ్ఐ నాయకులు కిరణ్, రాంబాబు, ప్రవీణ్, మోహన్, ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు సిహెచ్ సుధాకర్, ఎస్ వి సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే గుమ్మనూరు రైతు నేతలకు క్షమాపణ చెప్పాలి

### ప్రజా నాయకుల పై దుర్భాషలను తీవ్రంగా ఖండించిన రైతు, కౌలు రైతు, వ్యవసాయ కార్మిక సంఘాలు, ప్రజాసంఘాల నేతలు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 4)

అదిరింపులు, బెదిరింపులతో రైతు సంఘాల నాయకులెవరూ భయపడరని ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకుని ప్రజానేతలకు క్షమాపణ చెప్పాలని రైతు, కౌలు రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరామ్ ను హెచ్చరించారు. బలవంతపు భూ సేకరణను రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు వ్యతిరేకిస్తున్నారని, ప్రభుత్వం నిరంకుశంగా కార్పొరేట్ కంపెనీలకు భూములు అప్పగించేందుకు సాగిస్తున్న ప్రయత్నాలను ఆపాలని రైతు వ్యవసాయ కార్మిక సంఘాల నేతలు రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో పర్యటిస్తున్నారని ఈ సందర్భంగా నాయకులు తెలిపారు. అనంతపురం జిల్లా గుంతకల్లు నియోజకవర్గం గుత్తి ప్రాంతంలో పర్యటిస్తున్న సందర్భంలో స్థానిక ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ప్రజా నేతలను దుర్భాషలాడటాన్ని ఖండిస్తూ గురువారం స్థానిక సాగర్ హోటల్ సెంటర్లో నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి పమిడి వెంకటరావు మాట్లాడుతూ ప్రజలను ఒప్పించి భూములు సేకరించాల్సిన ప్రభుత్వాలు మాఫియా గ్యాంగ్ ను తయారు చేసి ప్రజలను భయపెట్టడం ద్వారా సేకరించాలనుకోవడం అవివేకం అని అన్నారు. గుత్తి ప్రాంతంలో రైతుల భూములను సేకరించి 35 సంవత్సరాల పాటు లీజ్ కి ఇవ్వడం సరికాదని, దానికి సంబంధించి ఏదైనా సమస్య వస్తే అక్కడ ఎవరు సమాధానం చెప్పేవారు లేరని అన్నారు. ఈ పరిస్థితులను పరిశీలించేందుకు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కే ప్రభాకర్ రెడ్డి, స్థానిక నాయకత్వం ఆ ప్రాంతంలో బుధవారం రోజు పర్యటించడం జరిగిందని తెలిపారు. ఆ సందర్భంలో స్థానిక ఎమ్మెల్యే సభ్యసమాజం తలదించుకునేలా, అసభ్యమైన భాషను ఉపయోగిస్తూ పర్యటనకు వచ్చిన నేతలు వెళ్లకపోతే దాడి చేస్తానని బెదిరించటం అమానుషమని అన్నారు. ఇలాంటి వ్యాఖ్యల తోటి ఏ ఉద్యమం వెనక్కి పోదని తక్షణమే తన వ్యాఖ్యలను ఎమ్మెల్యే వెనక్కి తీసుకొని క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్.కె మాబు మాట్లాడుతూ అనంతపురం జిల్లాలోనే కాదు పక్కనే ఉన్న నెల్లూరు ప్రకాశం జిల్లాల మధ్య కరేడు ప్రాంతంలో 8500 ఎకరాలు మూడు పంటలు పండే భూమిని ఇండోసోల్ కంపెనీకి ఇవ్వటానికి ప్రభుత్వం పథకాన్ని రచించిందని అన్నారు. ఈ చర్యలను ఖండిస్తూ కార్మిక కర్షక సంఘాలు పెద్ద ఎత్తున పోరాడుతున్నాయని తెలిపారు. ప్రజా వ్యతిరేకతను, ప్రజల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోకుండా మూర?ంగా ముందుకు పోతే ప్రజలు తగిన బుద్ధి చెప్తారని ప్రభుత్వాన్ని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు, ప్రజలలో నిత్యం తిరిగే వాళ్ళు సభ్యతగా వ్యవహరిస్తారని, దాన్ని మరచి ఇష్టం ఇచ్చిన రీతిగా మాట్లాడటం శాసనసభ్యత్వానికే అవమానమని అన్నారు. ప్రస్తుత శాసనసభలో ఉపసభాపతి, సభాపతి కూడా ఇటువంటి వ్యాఖ్యలే మాట్లాడుతున్నారని వారిని చూసి కింది వారు కూడా నేర్చుకుంటున్నారని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఇలాంటి వ్యాఖ్యలు చేసేవారి పట్ల కఠినంగా వ్యవహరించాలని ఆయన డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు మాట్లాడుతూ భూ సేకరణ బలవంతం కాకూడదని, పంటలు పండే భూములు తీసుకోరాదని, ఒకవేళ తీసుకోవాల్సి వస్తే ప్రజలకు తగిన పరిహారం చట్ట ప్రకారం చెల్లించి తీసుకోవాలని ఆయన అన్నారు. భూసేకరణ చేసినచోట పరిశ్రమలు పెట్టే సందర్భంలో దానిలో వచ్చే ప్రయోజనాలను కూడా పరిగణలోకి తీసుకొని ప్రభుత్వాలు నిర్ణయించాలని ఆయన కోరారు అడ్డగోలుగా భూములు కార్పొరేట్ కంపెనీల కట్టబెడితే రాష్ట్ర ప్రజలకు తీరని నష్టం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జుజ్జూరి జయంతి బాబు, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి వి.బాలకోటయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నెరుసుల వెంకటేశ్వర్లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ పౌర సంఘాల సమాఖ్య నాయకులు జీ రమేష్, ప్రజా సంఘాల నాయకులు బెజవాడ శ్రీనివాసులు, కనపర్తి సుబ్బారావు, కంకణాల వెంకటేశ్వర్లు, వి మోజెస్, ఉబ్బ వెంకటేశ్వర్లు, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి బి రఘురాం, బంకా సుబ్బారావు, పూసపాటి వెంకటరావు, సిహెచ్ వినోద్, టి తిరుపతిరావు, బి వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఇండియన్ నేషనల్ అకాడమీ ఆఫ్ ఇంజనీరింగ్‌లో యువ అసోసియేట్‌గా బాలస్వామికి అరుదైన గౌరవం

(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, సెప్టెంబర్ 4)

మానవ జీవితంలో అత్యున్నత స్థాయికి చేరేందుకు పేదరికమే ముఖ్యకారణమని నిరూపించిన వేల్పుల బాలస్వామి. ఈయన తర్లుపాడు మండలంలోని సీతా నాగులవరంకు గ్రామంలోని ఎస్సీ కాలనీకి చెందిన దళితులైన వేల్పుల చిన్న యోగయ్య, గాలెమ్మ దంపతులకు ఇద్దరుమగ సంతానం, ఐదుమంది ఆడసంతానం కలరు. వీరు కడు పేద కుటుంబానికి చెందిన వారు. వీరు నిత్యం వ్యవసాయ కూలీ పనులు చేసుకుంటూ చిన్న యోగయ్య, గాలెమ్మలు సంతానాన్ని కంటికి రెప్పలా కాపాడుకుంటూ జీవనం కొనసాగించేవారు. అనారోగ్య కారణాల వలన చిన్నయోగయ్య మరణించడం జరిగింది. దీంతో కుటుంబ భారం అంతా తల్లి గాలెమ్మ మీద పడింది. అయినప్పటికీ ఆమె ఎలాంటి ఒడిదుడుకులకు గురికాకుండా కుమారులను చదివించడం జరిగింది. వీరు తల్లి మాట జవ దాటకుండా క్రమశిక్షణ, పట్టుదలతో చదివి విజ్ఞానవంతులు కావడంతో పెద్దకుమారుడైన అర్లయ్యకు ప్రభుత్వ ఉద్యోగం లభించింది. ఈయన తల్లికి ఆసరగా ఉంటూ ఐదు మంది తోబుట్టువులను, తమ్ముడు బాలస్వాముల బాధ్యతలను స్వీకరించాడు. ఈయన ప్రోత్సాహంతో బాలస్వామి చిన్నతనం నుండి విద్యలో చురుకైన పాత్రపోషించేవాడు. దీంతో వేల్పుల బాలస్వామి మార్కాపురంలోని సెయింట్ ఆన్స్ స్కూల్లో ప్రాథమిక, మాధ్యమిక విద్యను పూర్తి చేశాడు. ఇంటర్మీడియట్ విజయవాడ శ్రీచైతన్య లో అభ్యసించి, అనంతరం పై చదువుల నిమిత్తం హైదరాబాదులోని కూకట్‌పల్లిలో ఉన్న జేఎన్టీయూలో చదువు పూర్తి చేసుకొని, ఉన్నత విద్య కోసం విదేశాల్లో కూడా పిహెచ్‌డి చేసి డాక్టరేట్ పొందడం జరిగింది. దీంతో డాక్టర్ బాలస్వామి



ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ బెంగళూరులో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పని చేస్తున్నారు. వేల్పుల బాలస్వామి ఇంజనీరింగ్, సాంకేతిక రంగాలలో చేసిన సేవలను గుర్తించి 2025వ సంవత్సరానికి ఇండియన్ నేషనల్ అకాడమీ ఆఫ్ ఇంజనీరింగ్ యువ అసోసియేట్ గా ఎంపికయ్యారు. ఈయన ఐఎన్ఏఈ యువ ఇంజనీరింగ్ అవార్డును 2025లో కూడా అందుకున్నారన్నారు. ఈ రంగాల్లో ఈయన చేసిన సేవ భారతదేశంలో విజ్ఞానంతో పరిశోధనలను చేసి ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతిభావంతులైన 30 మందిలో నాకీ గౌరవందక్కడం ఎంతో ఆనందాన్ని కలిగిస్తుందన్నారు. ఇది జీవితంలోనే ఒక మరపురాని ఘట్టమని బాలస్వామి పాత్రికేయులతో అన్నారు. ఇలాంటి ప్రాముఖ్యత గల గౌరవాన్ని పొందడమే గాక 25 వేల రూపాయల నగదుతో పాటు అధికారికంగా సర్టిఫికెట్‌ను కూడా పొందడం జరుగుతుందన్నారు. కాని 45 సంవత్సరాల వరకు అకాడమీ ఫెలోషిప్ యొక్క పలు ప్రత్యేక అధికారాలైన (ఓటుహక్కులు మినహా) లభించనున్నాయన్నారు. వేల్పుల బాలస్వామి యొక్క ప్రొఫెషనల్ విజయాలు, వివరాల న్నింటిని ఎన్ఏఈఈ ఇయర్ బుక్ 2026లో ప్రచురించడం జరుగుతుందన్నారు. అలాగే అకాడమీ నిర్వహించే సదస్సులు, వర్క్ షాప్ లు, రౌండ్ టేబుల్స్ సమావేశాలలో, పరిశోధనలో నిర్వహించే కార్యక్రమాల్లోఆయనపాల్గొంటా రన్నారు. అంతే కాక ఐఎన్ఏఈ వార్షిక సమ్మేళనం 2025 సందర్భంగా విడుదలయ్యే అవార్డు బుక్లెట్లను బాలస్వామి ముఖ్యమైన ఇంజనీరింగ్ సాధనలను, ప్రత్యేకంగా ప్రస్తావించడం జరుగుతుందన్నారు. దీంతో ఆయన కృషి, పట్టుదల మరింత విస్తృత శాస్త్రీయ, ఇంజనీరింగ్ సమాజానికి పరిచయం కావడం జరుగుతుందన్నారు. వేల్పుల బాలస్వామికి ఇలాంటి అరుదైన గౌరవం లభించడం అంటే దీనికి అంతటికి కారణం నా తల్లిదండ్రులతో పాటు నా అన్నయ్య ప్రోత్సాహమే ముఖ్య కారణమని, నా జీవితం వారికి అంకితం అని ఆయన తోబుట్టువులందరినీ రుణపడి ఉంటానని అన్నారు. వారి ఆశీర్వాదాలు ఉంటే తాను ఎంత స్థాయికి అయినా ఎదగటానికి దేవుడు మార్గం చూపిస్తాడన్నారు. ఈ గౌరవం పొందడాన్ని నా తోబుట్టువులతో పాటు బంధుమిత్రులు, అభిమానులు, శ్రేయోభిలాషులు, గ్రామ ప్రజల శుభాభినందనలు తెలిపారన్నారు.

# రైతులకు కొరత లేకుండా యూరియా అందుబాటులో ఉంచాలి

## ఏపీ చీఫ్ సెక్రటరీ విజయానంద్



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, సెప్టెంబర్ 4)

రైతులకు కొరత లేకుండా యూరియా అందుబాటులో ఉంచాలని ఏపీ చీఫ్ సెక్రటరీ విజయానంద్ తెలిపారు. వివిధ అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో రాజధాని అమరావతి నుంచి గురువారం ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. రైతులను దృష్టిలో ఉంచుకుని ఎలాంటి సమస్యలు రాకుండా కలెక్టర్లు నిరంతరం పర్యవేక్షించాలని సిఎస్ చెప్పారు. భూగర్భ జలమట్టం పెరగడానికి అధికారులు ప్రణాళికతో పనిచేయాలన్నారు. అవసరమైన ప్రాంతాలలో బోర్లు వేయాలని ఆయన సూచించారు. వాటర్ బులిటన్ ప్రతినెల విడుదల చేయాలని ఆదేశించారు. పీఎం కుసుమ పథకం అమలు వేగంగా చేయాలన్నారు. సౌర విద్యుత్ వినియోగంలో యూనిట్‌ల స్థాపనలో జాప్యం ఉండరాదని సూచించారు. డిడిఆర్‌సి సమావేశాలు ప్రతి త్రైమాసంలో ఒకసారి విధిగా నిర్వహించాలన్నారు. ప్రభుత్వ సేవలపై ప్రజల సంతృప్తి స్థాయి పెరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ వైద్యశాలలను కలెక్టర్లు ఆకస్మికంగా తనిఖీ చేయాలన్నారు. ప్రజలకు మెరుగైన వైద్యం అందడమే లక్ష్యం అన్నారు. బాగా పనిచేస్తున్న ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలను గుర్తించి, అందులో పని చేసే సిబ్బందికి అవార్డులు ఇవ్వాలన్నారు. బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోలు వేగంగా చేపట్టాలన్నారు. ఎక్కడ సమస్యలు రాకుండా అధికారులు అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. గోదాములు నిండితే సమీప ప్రాంతాల్లోని గోదాములకు పొగాకును తరలించాలని సూచించారు. యూరియా కొరత లేకుండా అన్ని చర్యలు తీసుకున్నామని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ఏపీ చీఫ్ సెక్రటరీ విజయనంద్ దృష్టికి తీసుకువెళ్లారు. అన్ని మండలాల్లో రైతులకు చాలినంత యూరియా సిద్ధంగా ఉంచామన్నారు. రైతులకు అవగాహన కల్పిస్తున్నామని వివరించారు. బ్లాక్ బర్లీ పొగాకును జిల్లాలో రూ.81 కోట్ల మేర కొనుగోలు చేశామన్నారు. ఇప్పటివరకు రూ.22 కోట్ల నగదును రైతులకు పంపిణీ చేశామన్నారు. పొగాకు కొనుగోలులో జిల్లాకు ఇచ్చిన లక్ష్యంలో 78 శాతం పురోగతి సాధించామన్నారు. కొనుగోలు వేగం చేశామన్నారు. నిల్వ చేయడానికి గోదాములను గుర్తించి, కొనుగోలు చేసిన పొగాకును తరలిస్తున్నామని వివరించారు. ఈ సమావేశంలో జిల్లా ఇంచార్జి సంయుక్త కలెక్టర్, డిఆర్ఓ జి గంగాధర్ గౌడ్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# ఎస్ఎస్ఎన్‌లో సైబర్ నేరాల పై అవగాహన




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 4)

మంగమూరు రోడ్ లోని ఎస్ ఎస్ ఎన్ డిగ్రీ కళాశాలలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు కళాశాల డైరెక్టర్ వై సత్యనారాయణ రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీ. హేమంత్, ఎస్.కె రియాజ్, పాల్గొన్నారు

హేమంత్ మాట్లాడుతూ కంప్యూటర్లు, నెట్వర్క్ లు డిజిటల్ పరికరాలను ఉపయోగించి డబ్బు సంపాదించడం, వ్యక్తులు ద్వారా సంస్థల్లో ఉన్న సమాచారాన్ని దొంగలించడం వంటి నేరాలు జరుగుతున్నాయని వాటి పట్ల జాగ్రత్త వహించాలని సూచించారు. ఎస్ కే రియాజ్ మాట్లాడుతూ ఫోన్ లలో కంప్యూటర్లో భద్రత సాఫ్ట్ వేర్ ఇన్స్టాల్ చేసుకుని తెలియని వ్యక్తులు నుండి వచ్చే లింకులను క్లిక్ చేయొద్దని జాగ్రత్తగా ఉండాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారులు టి రాజేంద్ర బాబు, పి. నీలిమ, పి. రవితేజ, ఎస్.కె నిరూషా, ఆర్ జోసెఫ్, వై. పూర్ణచంద్రరావు, కే. చిరంజీవి, వైస్ ప్రిన్సిపాల్ టి. రాజశేఖర్‌రెడ్డి, అధ్యాపకకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# వనిపెంట రమేష్‌కు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు

(షణ్ముఖ వెలుగు, కొనకనమిట్ల, సెప్టెంబర్ 4)



కొనకనమిట్ల మండలంలోని చింతగుంట్ల హరిజనవాడ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు వి రమేష్ కు అవార్డు లభించింది. 15 సంవత్సరాల ఉపాధ్యాయ వృత్తిలో ఎఫ్ఎల్ఎన్, టీఎఆర్ఎల్ శిక్షణలో జిల్లా రిసోర్స్ పర్సన్, రాష్ట్ర రిసోర్స్ పర్సన్ గా పని చేసి గుర్తింపు పొందారు. ఆంగ్ల శిక్షణ కోసం బెంగుళూరు కి, టి.ఎల్.ఎమ్ తయారీ శిక్షణకు మైసూర్ వెళ్లారు. 2023 సంవత్సరంలో స్పందన ఈథ అవార్డు, 2025లో ఈఈఎంటి అవార్డు ను పొందారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటడం, వివిధ కార్యక్రమాలు చేపట్టి విద్యార్థుల తల్లిదండ్రుల మన్ననలు పొందారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును పొందిన రమేష్ కు జన విజ్ఞాన జిల్లా ఉపాధ్యక్షులు దాసరి గురుస్వామి, ఆ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థి తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు.

# సీజనల్ వ్యాధుల పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## కొండపి మండలం పెట్లూరు వైద్యాధికారి డాక్టర్ అనూష



(షణ్ముఖ వెలుగు, కొండపి, సెప్టెంబర్ 4)

మండల కేంద్రమైన పెట్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గ్రామాలలోని ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని వైద్య అధికారి డాక్టర్ అనూష కోరారు. కొండపి మండల కేంద్రమైన పెట్లూరు హాస్పటల్ నందు ఆశ వర్కర్లు, సూపర్వైజర్‌లు, ఏఎన్ఎంలకి వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో శిక్షణ శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ అనూష మాట్లాడుతూ హాస్పిటల్ కి వచ్చే జ్వర పీడితులకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. జ్వరం వచ్చిన రెండు రోజుల్లో రక్త పరీక్షలు చేయించుకోవాలని కోరారు. అదే విధంగా జ్వర పీడుతులకు సూచనలు ఇచ్చారు. సీజనల్ వ్యాధుల్లో ప్రధానమైన జ్వరం, జలుబు, దగ్గు లాంటి వ్యాధులు ప్రబలకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరు పరిసర ప్రాంతాలను శుభ్రపరచుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు. ముఖ్యంగా పాత టైర్లు, తొట్లు శుభ్రంగా ఉంచాలన్నారు. కాచి చల్లార్చిన నీళ్లను తాగాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# మెరుగైన వైద్య సేవలు అందించేలా దృష్టి సారించాలి

## ఒంగోలు జిజిహెచ్ అధికారులను ఆదేశించిన కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 4)** అవసరమైన వైద్యులను, సిబ్బందిని నియమించుకొని మెరుగైన వైద్య సేవలు అందించేలా దృష్టి సారించాలని ఒంగోలు జిజిహెచ్ అధికారులను కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా ఆదేశించారు. గురువారం సంబంధిత అధికారులతో ఆమె ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ప్రధానంగా పీడియాట్రిక్స్ , గైనకాలజీ విభాగం ద్వారా అందుతున్న సేవలు, అందుబాటులో ఉన్న సిబ్బంది, ఖాళీలు, తదితర అంశాలపై కలెక్టర్ చర్చించారు. ఖాళీగా ఉన్న పోస్టులలోకి డిప్యూటేషన్ ప్రాతిపదికన వైద్యులను తీసుకోవాలని, ఈ దిశగా ఆసక్తి గల వారి నుంచి విల్లింగ్ లెటర్స్ తీసుకోవాలని చెప్పారు. వాటి ఆధారంగా జిల్లాలోని పరిస్థితిని తెలియజేసేలా రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాయాలని కలెక్టర్ ఆదేశించారు. పోస్టులను భర్తీ చేయాల్సిన అవసరాన్ని కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలన్నారు. ఔట్ సోర్సు ప్రాతిపదికన భర్తీ అయ్యి, ఎలాంటి ఆమోదం లేకుండా సెలవు పెట్టిన వారిని తొలగించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. నిర్దిష్ట విధుల్లోకి తీసుకున్న వారితో ఆ పనులే చేయించాలని చెప్పారు. ఐసీయూ, ఎం.ఎన్.సి.యు విభాగాలలో భద్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. ఫైర్ ఆడిట్, పారిశుధ్యము, సెక్యూరిటీ, తాగునీటి వసతులపైనా ఆమె ఆరా తీశారు. ఈ సమావేశంలో సూపరింటెండెంట్ డాక్టర్ మాణిక్యాలరావు, ఆయా విభాగాల వైద్యులు, చీమకుర్తి సి.హెచ్.సీ. సూపరింటెండెంట్ డాక్టర్ వేణుగోపాల రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.





# శ్రీ కాటంరాజు గంగాభవాని దేవస్థానం హద్దుల సర్వే విజయవంతం



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 4)** శ్రీ కాటంరాజు గంగాభవాని దేవస్థానం హద్దుల సర్వే కార్యక్రమాన్ని కమిటీ చైర్మన్ గుమ్మా గంగరాజు యాదవ్ ఆలయ కమిటీ ముఖ్య బాధ్యులు పి ఎల్ పి యాదవ్ ఫారెస్ట్ రెవిన్యూ అధికారుల సహకారంతో విజయవంతంగా నిర్వహించారు. ఈ సర్వేలో మార్కాపురం అటవీ శాఖ రేంజ్ అధికారి పిచ్చిరెడ్డి డిప్యూటీ రేంజ్ అధికారి నాగరాజుగౌడ్ మహిళా ఫారెస్ట్ శాఖ ఉద్యోగిని అనేకమంది ఫారెస్ట్ గార్డ్స్ బీట్ ఆఫీసర్స్ పాల్గొనడంతో పాటు రెవెన్యూ శాఖకు చెందినటువంటి డివిజనల్ సర్వేయర్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పెద్దారవీడు ఆర్ఐ పలువురు వీఆర్వోలు గుండంచర్ల గ్రామ రెవెన్యూ అధికారులు గ్రామ తలారులు పాల్గొన్నారు. రెవిన్యూ అటవీ శాఖల జాయింట్ సర్వే కారణంగా అతి పురాతనమైనటువంటి హద్దురాలను గుర్తించి కొలతలు వేయడం జరిగింది. బుధవారం రోజు డ్రోన్ కెమెరా ద్వారా సర్వే నిర్వహించాలన్న ఉద్దేశాన్ని అధికారులు వెలిబుచ్చడంతో వేపుగా పెరిగిన అటవీ ప్రాంతంలో హద్దులు గుర్తించడం కష్టంగా ఉందన్న కారణంతో గురువారం జరిగినటువంటి సర్వేను వచ్చే బుధవారానికి వాయిదా వేయడం అయినది. సుమారు 50 మంది అధికార అనధికార సభ్యుల యొక్క సహకారంతో నేటి సర్వే విజయవంతంగా జరిగిందని ఆలయ కమిటీ చైర్మన్ తెలియజేశారు. ఇప్పటికీ అందిన సమాచారం మేరకు సుమారు 160 ఎకరాల మేర కాటంరాజు దేవస్థానానికి సంబంధించినటువంటి భూమి ఉంటుందని ఆలయ కమిటీ బాధ్యులు అంచనా వేయడం జరిగింది. కానీ అధికారికంగా పూర్తి సర్వే నిర్వహించిన తర్వాత జాయింట్ సర్వే రిపోర్ట్ ను బేస్ చేసుకుని ఆలయ కమిటీ యొక్క భూమి యొక్క హద్దులను నిర్ణయిస్తారని ఆలయ కమిటీ ముఖ్య బాధ్యులు పి ఎల్ పి యాదవ తెలియజేశారు. నేటి ఈ కార్యక్రమంలో మేకన బోయిన గురు ప్రసాద్ యాదవ్,బుర్రి చిన్న వెంకటేశ్వర్లు యాదవ్ అల్లం శ్రీనివాస్ యాదవ్, బండి రాజగోపాల్ యాదవ్, ఆలయ కమిటీ పూజారులు ఋషికేశవులు, సుంకేసుల పోట్రాజు యాదవ్, పెద్దిరాజు యాదవ్, గంగుల ఎల్లయ్య యాదవ్, నాగం వెంకటేష్ యాదవ్, బోరిగొర్ల గాలయ్య యాదవ్‌లతో పాటు ఆలయ పూజారులు పాల్గొన్నారు.

ఆలయ కమిటీ ముఖ్య బాధ్యులు పిన్నిక లక్ష్మీప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ సర్వే మొత్తం పూర్తయిన తర్వాత హద్దురాలను వేశాక శ్రీ వేణుతల కాటమరాజు గంగాభవాని దేవతల ఆలయ పునర్నిర్మాణ కార్యక్రమాన్ని కోట్లాది రూపాయలతో దేవాదాయ ధర్మాదాయ శాఖ వారి సహకారంతో నభూతో నా భవిష్యతి అన్నట్టుగా యాదవ యాదవేతర భక్తుల ఆర్థిక హార్దిక సహకారంతో గొప్ప ఆలయాన్ని నిర్మించే ప్రయత్నం చేస్తామని తెలియజేశారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా వివిధ రాష్ట్రాల నుంచి వస్తున్నటువంటి భక్తులందరి సహకారం తీసుకొని ప్రతి గురువారం, ఆదివారం ఆలయానికి వస్తున్నటువంటి భక్తులు సౌకర్యార్థం వివిధ ఏర్పాట్లను చేస్తామని తెలియజేశారు. ఇప్పటికే ఎర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి మాజీ లిడ్ క్యాప్ చైర్మన్ గూడూరు ఎరిక్షన్ బాబు సహకారంతో 10 లక్షల రూపాయల ఎస్టిమేషన్ తో 30 విద్యుత్ స్తంభాల ను ఏర్పాటు చేసి లైటింగ్ను వెలిగిస్తున్నామని, త్వరలో రూ.18 లక్షల అంచనాతో ఓవర్ హెడ్ ట్యాంక్ విత్ పవర్‌బోర్డ్‌ను కూడా ఇన్చార్జి ప్రభుత్వ నిధుల నుండి వేపిస్తానని హామీ ఇచ్చిన సందర్భాన్ని సమావేశంలో గుర్తు చేసుకున్నారు.

# సొసైటీ భవన నిర్మాణానికి నిధులు కేటాయించాలని వినతి

**(షణ్ముఖ వెలుగు, కనిగిరి, సెప్టెంబర్ 4)** పీసీపల్లెలో సొసైటీ భవనం, గూడౌన్ నిర్మించేందుకు నిధులు కేటాయించాలని పిడిసిసి బ్యాంక్ చైర్మన్ కే.సీతారామయ్యను పీసీపల్లి ప్రాథమిక సహకార పరపతి సంఘం చైర్మన్ పరిమి ఈశ్వరయ్య కోరారు. కనిగిరి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి సూచనల మేరకు, ఏఎంసి డైరెక్టర్ వద్దేమ్‌పూడి మాధవరావుతో కలిసి గురువారం ఒంగోలులో డీసీసీబీ కార్యాలయంలో బ్యాంకు చైర్మన్ డాక్టర్ కామేపల్లి సీతారామయ్యను కలిసారు. మండలంలో పీఏసీఎస్ కార్యాలయానికి సొంత భవనం లేక అద్దె భవనంలో కార్యాలయం ఉందన్నారు.అలాగే గుడౌన్ లేకపోవడతో రైతులు ఇబ్బందిపడున్నారని చైర్మన్‌కి వివరించారు. కార్యాలయానికి భవనంతో పాటు గోదాంను నిర్మించేందుకు నిధులు మంజూరు చేయాలనీ వినతిపత్రం అందజేశారు. ఛైర్మన్ సీతారామయ్య కలిసిన వారిలో డైరెక్టర్ వద్దెంపూడి మాధవరావు, టీడీపీ నాయకులు వద్దెంపూడి మల్లేశ్వరరావు, రావి వెంకయ్య , గోనుగుంట్ల చెన్నయ్య ఉన్నారు.





# మార్కెట్ యార్డ్ లోని గోడౌన్లలో యూరియా నిల్వలను పరిశీలించిన యాడ్ చైర్మన్

**(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, సెప్టెంబర్ 4)** మాచర్ల పట్టణంలో గురువారం మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జున్‌రావు, యార్డ్ చైర్మన్ మధు యాదవ్ యార్డ్ లోని గోడౌన్లలో గల యూరియా నిల్వలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మధు యాదవ్ మాట్లాడుతూ రైతులకు అందించడంలో అన్ని విధాలుగా ప్రభుత్వం ఆదుకుంటుందని, కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. గత ఏడాది కంటే ఈ సంవత్సరం 40% శాతం అదనంగా మన రాష్ట్రానికి యూరియా నిల్వలు రావడం జరిగిందని, ఎక్కడా కూడా రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని, కావలసినంత యూరియా అందుబాటులో ఉందని, ప్రతి గ్రామంలో కూడా రైతు భరోసా కేంద్రాల్లో కూడా పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. అన్ని గ్రామాలలో రైతులు రైతు భరోసా కేంద్రాలలో పంపిణీ నీ గమనించగలరు అని తెలిపారు. మన రాష్ట్రంలో యూరియా కొరత ఉంది అన్నట్లు వైసీపీ కుట్ర అని, తెలంగాణలో హడావుడి చేస్తున్నారని ఉద్దేశంతో తప్పు,మన ఏపీలో కూడా చేస్తున్నారని, వైసీపీ నాయకులు చేసే కుట్ర అని రైతులు గమనించగలరు అని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కావలసినంత యూరియా ఉందని, ఈ గోడౌన్లలో యూరియా, బలం కట్టలు అందుబాటులో ఉన్నాయని, ప్రతిరోజు కూడా పంపిణీ చేయడం జరుగుతుందని, రైతు భరోసా కేంద్రాలలో పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ యాగంటి మల్లిఖార్జునరావు కూడా యూరియా బస్తాలను పరిశీలించి మాట్లాడుతూ, కొంతమంది ప్రతిపక్ష నాయకులు ఎరువుల కృత్రిమ కొరత సృష్టించి రైతులని తప్పుదారి పట్టించే విధంగా రాష్ట్రంలో మందు కట్టలు లేవని తప్పుడు ప్రచారం చేస్తున్నారని, ఇప్పటికే మన రాష్ట్రంలో 98 వేల టన్నుల యూరియా అందుబాటులో ఉందని, మరో 30 వేల టన్నులు యూరియా మన రాష్ట్రానికి రానున్నదని అన్నారు. రైతులకు యూరియా కట్టలకు గాని, డిఏపి కట్టలకు గాని ఎలాంటి ఇబ్బంది లేదని, సరైన సమయంలో వీరి అందరికీ అందుబాటులో ఉంచుతామన్నారు. ప్రతిపక్ష పార్టీల కుట్రలను నమ్మవద్దన్నారు. రాబోయే రోజుల్లో కూడా రైతులకు ఈ కూటమి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని, రైతులకు యూరియా, ఎరువులు, యంత్ర పరికరాలు కూడా ప్రభుత్వం తక్కువ ధరకు అందిస్తుందన్నారు. రైతులు కూడా అవసరం మేరకు మాత్రమే యూరియా కట్టలు తీసుకెళ్లి మీ పొలాలకు వాడుకుంటే బాగుంటుందని, అలా కాకుండా అవసరం కంటే ఎక్కువ బస్తాలు నిల్వ పెట్టుకోవాల్సిన అవసరం లేదన్నారు. అలా చేయడం వల్ల ఎరువుల కృత్రిమ కొరత ఏర్పడుతుందని అలా చేయవద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు. రైతుల పండించిన ప్రతి ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, కొనుగోలు చేసిన 24 గంటల్లోనే రైతులు ఖాతాలో డబ్బులు జమ చేస్తుందని అన్నారు. యూరియా కట్టలు లేవని ఏ రైతు భయపడవద్దని, అనుమాన పడవద్దు అన్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా నిన్న జివిస్టీ విషయం లో రైతులకు మేలు జరిగేలా 5 శాతం మాత్రమే వసూలు చేస్తామని చెప్పటం సంతోషించదగ్గ విషయం అని, మంచి నిర్ణయం తీసుకుందని చెప్పారు. జివిస్టీ గతంలో 4 శ్లాబులు ఉండేవని, వాటిల్లో రెండు శ్లాబులు తీసివేసి కేవలం రెండు శ్లాబులు మాత్రమే పెట్టి రైతులకు కూటమి ప్రభుత్వం మేలు చేసిందన్నారు. మధ్యతరగతి వారికి గాని, పేద వారికి గాని శ్లాబులు నిర్ణయించిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని, కేంద్రం తీసుకొచ్చిన జీఎస్టీ రేటును తగ్గించడం రైతులకు సంబంధించిన యంత్ర పరికరాలపై, మధ్యతరగతి వారికి, పేదవారికి ఈ స్లాబుల వలన ఎంతో మేలు జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యార్డ్ చైర్మన్ మధు యాదవ్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు, మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com